
# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

3rd ANNIVERSARY CELEBRATIONS

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 05 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 308/ పేజీలు : 8 / వెల : రూ.5/-



భవిష్యత్తు అమరావతికి తొలి అడుగు..



## పీఎస్ఎల్వీ-సీ59 ప్రయోగం
# వాయిదా

- ఉపగ్రహంలో సాంకేతిక లోపం కారణంగా వాయిదా పడింది
- గురువారం సాయంత్రం 4.12 గంటలకు పీఎస్ఎల్వీ-సీ59 నింగిలోకి పంపుతామని ఇస్రో ప్రకటించింది
- యురోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా-3 ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ-సీ59 ..కక్ష్యలోకి తీసుకెళ్లనుంది

**శ్రీహరికోట:** శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి చేపట్టాల్సిన పీఎస్ఎల్వీ-సీ59 ప్రయోగం వాయిదా పడింది. కౌంట్‌డౌన్ ప్రక్రియ 25.30 గంటల పాటు కొనసాగిన తర్వాత బుధవారం సాయంత్రం 4.08 గంటలకు పీఎస్ఎల్వీ-సీ59ను మొదటి ప్రయోగ వేదిక నుంచి నింగిలోకి పంపాలని శాస్త్రవేత్తలు ఏర్పాట్లు చేశారు. ఉపగ్రహంలో సాంకేతిక లోపం కారణంగా వాయిదా పడింది. గురువారం సాయంత్రం 4.12 గంటలకు పీఎస్ఎల్వీ-సీ59 నింగిలోకి పంపుతామని

..2వ పేజీలో

## ఏపీలో ఆర్టీసీ ప్రయాణికులకు
# గుడ్ న్యూస్

దీంతో ఏసీ బస్సులపైన చలి ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని ఏపీఎస్ ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని నిర్ణయం తీసుకుంది. ఏ ఏ రూట్లలో ఏ బస్సుల్లో ఛార్జీలు తగ్గించాలనే నిర్ణయాన్ని జిల్లా ఇన్ చార్జీగా ఉన్న డీపీటీవో లకు అప్పగించింది. విజయవాడ నుంచి హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు మధ్య నడిచే ఏసీ బస్సుల్లో చార్జీలను తగ్గిం చారు. ఆది, శుక్రవారాల్లో మినహా మిగిలిన అన్ని రోజుల్లో ఏసీ బస్సుల్లో ఛార్జీలు తగ్గిస్తున్నట్లు తెలిపారు. తగ్గించిన చార్జీలు డిసెంబర్ 1 నుంచి 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. విజయవాడ %-% హైదరాబాద్ మధ్య తిరిగే డాల్ఫిన్ క్రూయిజ్, అమరావతి బస్సుల్లో టికెట్ చార్జీ 10 శాతం తగ్గించారు. ఆదివారం నాడు హైదరాబాద్ కు, శుక్రవారం నాడు విజయవాడకు వెళ్లే రూటులో చార్జీ తగ్గింపు లేదని తెలిపారు..




2

## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్..
# ప్రభుత్వంతో కీలక ఒప్పందం

- డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందు వరుసలో ఉంది
- ఐటీ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా మారింది
- జీఎస్ఈసీ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ కంపెనీ కీలక ఒప్పందం
- ప్రముఖ ఐటీ కంపెనీలు ఇప్పటికే హైదరాబాద్‌లో ఉన్నాయి...
- గూగుల్, మైక్రోసాఫ్ట్, యాపిల్, అమెజాన్, మెటా సంస్థలు ప్రధాన కార్యాలయాలను ఇక్కడ ఏర్పాటు చేశాయి
- సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటు వల్ల వేల సంఖ్యలో ఉద్యోగావకాశాలు లభిస్తాయి
- గ్లోబల్ హబ్‌గా మారేందుకు హైదరాబాద్‌కు అన్ని అవకాశాలున్నాయి : రాయల్ హన్సెన్
- సైబర్, డిజిటల్ సెక్యూరిటీ, సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌లు ఏర్పాటు చేయడానికి హైదరాబాద్ అనుకూల ప్రాంతం

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందు వరుసలో ఉందని, ఐటీ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు..



**హైదరాబాద్:** డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందు వరుసలో ఉందని, ఐటీ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న సైబర్ సమస్యలపై హైదరాబాద్ కేంద్రంగా పరిష్కారం లభిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో గూగుల్ ప్రతినిధులు భేటీ అయ్యారు. జీఎస్ఈసీ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ కంపెనీ కీలక ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా ఆ సంస్థ సీఐవో రాయల్ హన్సెన్, అరిజిత్ సర్కార్, శ్రీనివాస్ రెడ్డికి.. సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రముఖ ఐటీ కంపెనీలు ఇప్పటికే హైదరాబాద్‌లో ఉన్నాయని.. గూగుల్, మైక్రోసాఫ్ట్, యాపిల్, అమెజాన్, మెటా సంస్థలు ప్రధాన కార్యాలయాలను ఇక్కడ ఏర్పాటు చేశాయన్నారు. సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటు వల్ల వేల సంఖ్యలో ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. గ్లోబల్ హబ్‌గా మారేందుకు హైదరాబాద్‌కు అన్ని అవకాశాలున్నాయని రాయల్

..2వ పేజీలో

## నేను వ్యక్తిగత విషయాలు చెబితే.. వైకాపా నేతలెవరూ
# ఇంట్లోంచి బయటకు రారు

- అదానీ ముడుపుల వ్యవహారంలో.. ఎఫ్‌బీఐ ఛార్జ్‌షీట్‌లో
- తన పేరు లేదని చెప్పి జగన్ అతి తెలివి ప్రదర్శించారు
- అలా మాట్లాడటం జగన్ వెర్రితనమని షర్మిల ఎద్దేవా చేశారు
- తాను వ్యక్తిగత విషయాలను మాట్లాడుతున్నానని వైకాపా నేతలు ఆరోపిస్తున్నట్టు చెప్పారు
- నేను అలా మాట్లాడితే వైకాపా నేతలెవరూ ఇంటి నుంచి కాలు సైతం బయటపెట్టలేరు..

కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఘాటు విమర్శలు

అదానీ ముడుపుల వ్యవహారంలో.. ఎఫ్‌బీఐ ఛార్జ్‌షీట్‌లో తన పేరు లేదని చెప్పి జగన్ అతి తెలివి ప్రదర్శించారని కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. అదానీ ముడుపుల వ్యవహారంలో.. ఎఫ్‌బీఐ ఛార్జ్‌షీట్‌లో తన పేరు లేదని చెప్పి జగన్ అతి తెలివి ప్రదర్శించారని కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. అలా మాట్లాడటం జగన్ వెర్రితనమని షర్మిల ఎద్దేవా చేశారు. తాను వ్యక్తిగత విషయాలను మాట్లాడుతున్నానని వైకాపా నేతలు ఆరోపిస్తున్నట్టు చెప్పారు. తాను అలా మాట్లాడితే



వైకాపా నేతలెవరూ ఇంటి నుంచి కాలు సైతం బయటపెట్టలేరని చెప్పారు

..2వ పేజీలో



## కూటమి ప్రభుత్వంపై
# వైసీపీ పోరుబాట

కార్యాచరణ ప్రకటించిన వైఎస్ జగన్



## ఏపీలో ఉచిత విద్యుత్‌పై మంత్రి కీలక ప్రకటన

- ఎస్సీ, ఎస్టీ ఉచిత విద్యుత్ పథకంపై చేస్తోన్న దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దు
- అర్హులైన ప్రతి కుటుంబానికి స్కీమ్ వర్తిస్తుంది
- అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 200 యూనిట్ల వరకు కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను అందిస్తోంది
- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు..

2 లో

ఉచిత విద్యుత్ పథకంపై ఏపీ మంత్రి గొట్టిపాటి కీలక ప్రకటన చేశారు. ఎస్సీ, ఎస్టీ ఉచిత విద్యుత్ పథకంపై చేస్తోన్న దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్కీమ్ వర్తిస్తుందని చెప్పారు.

## వ్యాపారాల్లో వాటాలు లాక్కోవడం..
# ఇప్పుడే చూస్తున్నాం..!!

అధికారం అండతో గన్నుపెట్టి ఆస్తులు రాయించుకోవడం ఎక్కడా లేదు

- వ్యాపారాల్లో వాటాలు తీసుకున్న ఘటనలు దేశ చరిత్రలోనే లేవు..
- కొత్త తరహా నేరాల పట్ల చర్యలేంటో ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తోంది
- అవినీతి గురించి విన్నాం కానీ.. వ్యాపారాల్లో వాటాలు లాక్కోవడం ఇప్పుడే చూస్తున్నాం
- తుపాకీ చూపించి మరీ ఆస్తుల్లో వాటాలు లాక్కోవడం మునుపెన్నడూ లేదు..
- ముంబయిలో మాఫియా బృందాలు లాక్కునే ఆస్తులను సీజ్ చేసే చట్టం ఉంది
- ఆస్తులను పోగొట్టుకున్న వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**అమరావతి:** అధికారం అండతో గన్నుపెట్టి ఆస్తులు రాయించుకోవడం ఎక్కడా లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. వ్యాపారాల్లో వాటాలు తీసుకున్న ఘటనలు దేశ చరిత్రలోనే లేవన్నారు. కొత్త తరహా నేరాల పట్ల చర్యలేంటో ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తోందని పేర్కొన్నారు. అవినీతి గురించి విన్నాం కానీ.. వ్యాపారాల్లో వాటాలు లాక్కోవడం ఇప్పుడే చూస్తున్నామన్నారు. తుపాకీ చూపించి మరీ ఆస్తుల్లో వాటాలు లాక్కోవడం మునుపెన్నడూ లేదన్నారు. ముంబయిలో మాఫియా బృందాలు లాక్కునే ఆస్తులను సీజ్ చేసే చట్టం ఉందని.. ఆ అంశంపై సమాచారం తెప్పించుకుంటామని చెప్పారు. ఆస్తులను పోగొట్టుకున్న వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.

# ఏపీలో ఉచిత విద్యుత్‌పై మంత్రి కీలక ప్రకటన

**ఎస్సీ, ఎస్టీ ఉచిత విద్యుత్ పథకంపై చేస్తోన్న దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దు**

**అర్హులైన ప్రతి కుటుంబానికి స్కీమ్ వర్తిస్తుంది**

**అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 200 యూనిట్ల వరకు కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను అందిస్తోంది**

**రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు..**

**(మొదటిపేజి తరువాయి)**

ఉచిత విద్యుత్ పథకంపై ఏపీ మంత్రి గొట్టిపాటి కీలక ప్రకటన చేశారు. ఎస్సీ, ఎస్టీ ఉచిత విద్యుత్ పథకంపై చేస్తోన్న దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్కీమ్ వర్తిస్తుందని చెప్పారు.

అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 200 యూనిట్ల వరకు కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను అందిస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన అల్పాదాయ కుటుంబాలకు అందిస్తున్న ఉచిత విద్యుత్ కు సంబంధించి మంత్రి గొట్టిపాటి బుధవారం వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. 15,17,298 ఎస్సీ కుటుంబాలు, 4,75,557 ఎస్టీ కుటుంబాలు ఉచిత విద్యుత్ పథకంలో లబ్ధిదారులుగా ఉన్నారని మంత్రి స్పష్టం చేశారు. మొత్తం 19,92,855 ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత విద్యుత్ ను అందించే క్రమంలో కూటమి ప్రభుత్వం నెలకు సుమారు రూ.477.30 కోట్లు వినియోగిస్తున్నట్లు మంత్రి ప్రకటనలో వెల్లడించారు.

**అపోహలు ప్రచారం..** ఎస్సీ, ఎస్టీ ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించి కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఖండించారు. అల్పాదాయ వర్గాలకు ఎంతో ఉపయుక్తంగా అమలవుతున్న ఉచిత విద్యుత్ పథకానికి అడ్డంకులు సృష్టించేందుకే%ా% కొందరు లేనిపోని అసత్యాలను, అపోహలను ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం దళిత, గిరిజనుల కోసం అమలు చేస్తోన్న పలు పథకాలు, సూపర్ సిక్స్ వంటి వాటిని చూసి పూర్తి నిరాశలో మునిగి పోయిన వైసీపీ%ా% తన నీలి మీడియాను అడ్డం పెట్టుకుని అడ్డగోలు రాతలు రాయిస్తుందని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఎంతమంది అర్హులకైనా పథకం అమలు...** ఎస్సీ, ఎస్టీ ఉచిత విద్యుత్ వినియోగానికి 200 యూనిట్లు కటాఫ్ గా ఈ పథకం ఎంతో కాలంగా అమలు అవుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. దళిత, గిరిజనులకు ఉచిత విద్యుత్ పథకాన్ని మొదటిసారి అమలు చేసిందే తెలుగుదేశం పార్టీయే అని ఆయన తెలిపారు. 200 యూనిట్ల లోపు వచ్చిన అందరూ పథకానికి అర్హులే అని స్పష్టం చేశారు. పథకం అమలు విధివిధానాలకు సంబంధించి%ా%. లబ్ధిదారుల్లో ఎవరికైనా అనుమానాలు ఉంటే.. 1912కు కాల్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు. విద్యుత్ రంగాన్ని గత వైసీపీ ప్రభుత్వం అంధకారంలోకి నెట్టినా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అర్హులైన ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

## పీఎస్ఎల్వీ-సీ59 ప్రయోగం వాయిదా

**(మొదటిపేజి తరువాయి)** ఇస్రో ప్రకటించింది. యురోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా-3 ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ-సీ59 ..కక్ష్యలోకి తీసుకెళ్లనుంది.

### హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్..

## ప్రభుత్వంతో కీలక ఒప్పందం

**(మొదటిపేజి తరువాయి)** హన్సెన్ తెలిపారు. సైబర్, డిజిటల్ సెక్యూరిటీ, సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌లు ఏర్పాటు చేయడానికి హైదరాబాద్ అనుకూల ప్రాంతమని ఆయన తెలిపారు.

## ప్రతిపక్షాల విషప్రచారాన్ని తిప్పికొట్టాలి

**: సీఎం రేవంత్‌రెడ్డి**

**పదేళ్ల భారాస పాలన, ఏడాది కాంగ్రెస్ పాలనను పోల్చి చూడాలని రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.**




**పెద్దపల్లి:** పదేళ్ల భారాస పాలన, ఏడాది కాంగ్రెస్ పాలనను పోల్చి చూడాలని రాష్ట్ర ప్రజలకు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజాపాలనపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండి పడ్డారు. ప్రతిపక్షాల విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లిలో నిర్వహించిన యువ వికాసం సభలో సీఎం ప్రసంగించారు. ప్రజల ఆశీస్సులతోనే సామాన్యుడు సీఎం అయ్యాడని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ తెచ్చుకున్నది ఉద్యోగాల కోసమేనని తెలిపారు. “ఉద్యోగాల కోసమే ఖమ్మం జిల్లా పాల్వంచలో మొదట తెలంగాణ ఉద్యమం మొదలైంది. ఏడాదిలో 55వేల ఉద్యోగాలు ఇచ్చాం. మోదీ సీఎం, పీఎంగా ఉంటూ గుజరాత్‌లో ఏడాదిలో 55వేల ఉద్యోగాలు ఇచ్చారా? ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నియామక పత్రాలు ఇచ్చాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తాం. కోటి మంది ఆడబిడ్డలు ఓటేస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. రాష్ట్రంలోనే అత్యధికంగా వడ్లు పండిస్తున్న జిల్లా .. పెద్దపల్లి జిల్లా. గతంలో భారాస పాలనలో రైతులకు గిట్టుబాటు ధర రాలేదు. గజ్వేల్‌లోని తన పొలంలో ఎకరాకు రూ.కోటి సంపాదిస్తున్నానని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారు. పదేళ్లు పాలించిన ఆయన.. ఎకరాకు రూ.కోటి ఎలా సంపాదించాలో మాత్రం రాష్ట్రంలోని అన్నదాతలకు చెప్పలేదు. ఆయన విద్య ఏందో.. ఆ రహస్యం ఏంటో ఈరోజుకూ అంతుచిక్కడం లేదు” అని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. గ్రూప్-4, సింగరేణి ఉద్యోగాలకు ఎంపికైనవారికి నియామక పత్రాలను సీఎం అందజేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శిలాఫలకాలను, సీఎం కప్ ట్రోఫీని ఆవిష్కరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సభలో పాల్గొన్నారు.

## భవిష్యత్తు అమరావతికి తొలి అడుగు..

**అమరావతిలో సీఎం చంద్రబాబు సొంత ఇల్లు..!**

ఈ ఇల్లు కేవలం చంద్రబాబుకే కాదు, అమరావతికి, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకి ఒక చిహ్నంగా నిలవనుంది. ఈ ఇంటి నిర్మాణం రాజధానిలో అభివృద్ధి శక్తివంతంగా కొనసాగనున్నదని తెలియజేసే సాక్ష్యంగా నిలవనున్నట్లు తెలుస్తోంది.



ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఎంపిక చేసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నారు. రాజధాని నిర్మాణంలో జాప్యం, రాజకీయ విమర్శలు, ఆర్థిక సమస్యలు మొదలైన వాటి మధ్య ఆయన రాజధాని అభివృద్ధి కోసం కొనసాగించిన కృషి ప్రశంసలకు పాత్రమైంది. అదే సమయంలో రాజధానిలో చంద్రబాబుకు సొంత ఇల్లు లేదన్న విమర్శ తరచూ గట్టిగా వినిపిస్తూ వచ్చేది. ఈ విమర్శలకు సీఎం చంద్రబాబు ఇప్పుడు చెక్ పెట్టారు. త్వరలో సీఎం చంద్రబాబు ఇంటి చిరునామా మారబోతోంది. గత పదేళ్లుగా లింగమేనని అతిథిగృహంలో ఉంటున్న చంద్రబాబు అమరావతిలో సొంత ఇంటి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా అమరావతి పరిధిలోని వెలగపూడి రెవెన్యూ పరిధిలో %జు%-6 రోడ్డుకు ఆనుకుని, 25,000 చదరపు గజాల ( సుమారు 5 ఎకరాల) స్థలాన్ని కొనుగోలు చేశారు. ఇది రిటర్నబుల్ ప్లాట్ల కింద ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు రైతుల నుంచి తీసుకున్నది. రైతులకు ఇప్పటికే ఆ స్థల ఖరీదు చెల్లింపులు కూడా పూర్తయినట్లు తెలుస్తోంది.

**అత్యంత ప్రాధాన్యత గల ప్రాంతంలో సీఎం నివాసం..** ప్రతిపాదిత రాజధాని అమరావతిలో ఇటువంటి స్థలం చాలా అరుదుగా దొరికే అవకాశం ఉంటుంది. సీఎం చంద్రబాబు కొనుగోలు చేసిన ఈ స్థలం నాలుగు వైపులా రోడ్లు కలిగి ఉంది. ఇది రాజధాని అభివృద్ధి కోసం ఏర్పాటు చేస్తున్న సీడ్ యాక్సెస్ రోడ్‌కు సమీపంలో ఉంటుంది. ఈ స్థలానికి చుట్టుపక్కల గెజిటెడ్ అధికారుల నివాసాలు, ఎన్జీవో కాంప్లెక్స్, జడ్జిల ఇళ్ల సముదాయం, తాత్కాలిక హైకోర్టు, విట్, అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ వంటి కీలక భవనాలు ఉన్నాయి. అంతే కాకుండా, ఈ ప్రాంతం రాబోయే రోజుల్లో రాజధానిలో అత్యంత ప్రాధాన్యత గల ప్రాంతంగా మారే అవకాశం ఉంది.

**ప్లాన్: 5 ఎకరాల్లో ప్రణాళిక..** ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ 5 ఎకరాల స్థలంలో ఒక భాగంలో తన సొంత నివాసం నిర్మించనున్నారు. ఇది ఆయన వ్యక్తిగత అవసరాలకే కాకుండా, అధికారిక కార్యక్రమాలకు కూడా ఉపయోగపడేలా రూపొందించనున్నారు. మిగిలిన స్థలాన్ని గార్డెనింగ్, సెక్యూరిటీ సిబ్బందికి గదులు, వాహనాల పార్కింగ్0 వంటి అవసరాల కోసం వినియోగించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ స్థలంలో మట్టి పరీక్షలు జరుగుతున్నాయి. నిర్మాణం కోసం పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేస్తుండగా, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.


**విమర్శలకు ముగింపు..** అమరావతిలో నివాసం లేదని చంద్రబాబుపై వచ్చిన విమర్శలు ఈ నిర్ణయంతో ముగియనున్నాయి. రాజధాని ప్రాంత ప్రజలతో ఉన్న అనుబంధాన్ని మరింత బలపరచడమే కాకుండా, రాజధాని అభివృద్ధి పట్ల ఉన్న ముఖ్యమంత్రికి ఉన్న అంకితభావాన్ని ఈ నిర్ణయం స్పష్టం చేయనుంది. చంద్రబాబు నాయుడు అమరావతిలో ఇల్లు నిర్మించుకోవడం కేవలం ఒక వ్యక్తిగత నిర్ణయం మాత్రమే కాదు. ఇది ఆయన రాజధాని పునర్నిర్మాణంపై చూపుతున్న దృక్పథానికి ప్రతీక కానుంది. ఈ నిర్ణయం అమరావతిని మరింత అభివృద్ధి చేయడానికి ఆయన కృషిని ప్రతిఫలం చేయనుంది. ఈ నిర్ణయం ద్వారా అమరావతిలోని ప్రజలకు ఆయనపై ఉన్న నమ్మకాన్ని రెట్టింపు చేసారనడంలో ఎలాంటి సందేహం లేదు. చివరగా, ఈ ఇల్లు కేవలం చంద్రబాబుకే కాదు, అమరావతికి, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకి ఒక చిహ్నంగా నిలవనుంది. ఈ ఇంటి నిర్మాణం రాజధానిలో అభివృద్ధి శక్తివంతంగా కొనసాగనున్నదని తెలియజేసే సాక్ష్యంగా నిలవనున్నట్లు తెలుస్తోంది. ఇక అమరావతి భవిష్యత్తు మరింత ప్రకాశవంతమవుతుందని చెప్పడంలో సందేహమే లేదు.

# కూటమి ప్రభుత్వంపై వైసీపీ పోరుబాట..

## కార్యాచరణ ప్రకటించిన వైఎస్ జగన్

**ఏపీలో పాలనపై అందరూ అసంతృప్తితో ఉన్నారని.. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందంటూ కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు సంధించారు.. బుధవారం తాడేపల్లిలోని తన కార్యాయలంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రదాన కార్యదర్శులు, రీజినల్ కోఆర్డినేటర్లతో వైసీపీ చీఫ్ జగన్ సమావేశం అయ్యారు.**

సూపర్-6 హామీలు అమలు చేయలేదు.. కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత విపరీతంగా ఉందని పోరుబాటకు సిద్ధమవ్వాలని వైసీపీ పార్టీ శ్రేణులకు మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.. ఏపీలో పాలనపై అందరూ అసంతృప్తితో ఉన్నారని.. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందంటూ కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు సంధించారు.. బుధవారం తాడేపల్లిలోని తన కార్యాయలంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రదాన కార్యదర్శులు, రీజినల్ కోఆర్డినేటర్లతో వైసీపీ చీఫ్ జగన్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో హామీలు అమలు చేయలేదని.. విచ్చలవిడిగా అవినీతి జరుగుతోందని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రజల తరపున గళం విప్పాల్సిన సమయం వచ్చిందంటూ పేర్కొన్నారు. వైసీపీ పోరుబాటలో జిల్లా అధ్యక్షులు క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు..



మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఆందోళనలపై కార్యాచరణను చేపట్టినట్లు వైఎస్ జగన్ వివరించారు. కీలక అంశాలపై వైసీపీ శ్రేణులు గళం విప్పాల్సిన సమయం వచ్చిందని మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోరుబాట కార్యచరణను ప్రకటించారు.. రైతుల సమస్యలు, కరెంటు ఛార్జీలు, ఫీజు రియింబర్స్‌మెంట్‌పై పోరుబాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. డిసెంబర్ 11వ తేదీన: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ర్యాలీలు, కలెక్టర్లకు వినతి పత్రం సమర్పించాలని కేడర్ కు సూచించారు. రూ.20 వేల పెట్టుబడి సహాయం, ధాన్యానికి మద్దతు ధర, ఉచిత పంటల భీమా పునరుద్ధరణ తదితర అంశాలపై గళమెత్తనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 27వ తేదీన: పెంచిన కరెంటు ఛార్జీలపై ఆందోళన నిర్వహించాలన్నారు.. ఎస్ఈ కార్యాలయాలు, సీఎండీ కార్యాలయాలకు ప్రజలతో కలిసి వెళ్లి వినతి పత్రాలు అందించనున్నట్లు తెలిపారు. జనవరి 3వ తేదీన: ఫీజు రీయంబర్స్‌మెంట్ అంశంపై పోరుబాట నిర్వహించనున్నట్లు తెలిపారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయాలంటూ.. విద్యార్థులతో కలిసి జనవరి 3న కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లి వినతిపత్రం అందించనున్నట్లు వైఎస్ జగన్ కార్యచరణను ప్రకటించారు.

## అసెంబ్లీకి కేసీఆర్..?

**సార్ రాకకు, సమయం ఆసన్నమైందా?**

**ఆయన ఇంట్లో సంచలనమే. ప్రజల్లో ఉన్నా సంచలనమే. ఆఖరికి కామ్‌గా వ్యవసాయం చేసుకుంటున్నా ప్రభంజనమే. అప్పట్లో తనకోసం ఎదురుచూసిన ప్రజలకు, ప్రత్యర్థులకు.. అలావచ్చి దర్శనమిచ్చివెళ్లిన గులాబీ అధినాయకుడు, మళ్లీ ఎప్పుడు రాబోతున్నారు? రాబోయే అసెంబ్లీకి హాజరవుతారా, లేదా?**



అసెంబ్లీలో ఎన్నికల్లో ఊహిం చని ఓటమితో ప్రజా క్షేత్రానికి కేసీఆర్ దాదాపు దూరంగా ఉంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారం చేసినా.. అది అంతంత మాత్రమనే చెప్పాలి. ఆయన నేతృత్వం లోని బీఆర్ఎస్, ఆ పార్టీ కీలకనేతలు కేటీఆర్, హరీష్ రావు.. ప్రభుత్వంపై పోరాడుతూ ఫుల్ యాక్టివ్‌గానే ఉన్నప్పటికీ, కేసీఆర్ లేని లోటు మాత్రం స్పష్టంగా కనిపిస్తోందని అటు ప్రజలు, ఇటు రాజకీయపక్షాలు అభిప్రాయపడుతున్నాయి. దీంతో, రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత మరోసారి అసెంబ్లీ సమావేశం కాబోతున్న వేళ.. కేసీఆర్ రాక గురించి విస్తృతంగా చర్చ జరుగుతోంది.

**ఎన్నికలు ముగిశాక బయటకురాని కేసీఆర్...** ఎన్నికలు ముగిసి ఏడాది గడుస్తున్నా ఒకటి రెండు సార్లు మినహా కేసీఆర్ బయటకు రాలేదు. ఆ తర్వాత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా పద్దు ప్రవేశపెట్టిన తొలిరోజు సభకు వచ్చిన కేసీఆర్, మీడియా పాయింట్ దగ్గర, ప్రభుత్వతీరును ఎండగట్టి వెళ్లిపోయారు. ఆ తర్వాత ఎక్కడా బహిరంగ సభలు కానీ, ప్రెస్‌మీట్లు గాని నిర్వహించని కేసీఆర్.. ఈసారైనా అసెంబ్లీకి వస్తారా? అని సర్వత్రా ఆసక్తినెలకొంది. అయితే, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి ఏడాది సమయమివ్వాలని మొదట్నుంచీ చెబుతున్న కేసీఆర్%ా% ఆ సమయం గడిచాకే బయటకు వస్తారని చెబుతున్నారు బీఆర్ఎస్ కీలక నేతలు. ప్రజల తరపున కచ్చితంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని చెప్పుకొస్తున్నారు.

**అసెంబ్లీకి కేసీఆర్ రాకపై సీఎం రేవంత్ సవాల్..** గులాబీనేతల లెక్కల ప్రకారం.. డిసెంబర్9తో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతోంది. ఇప్పటికే, కాంగ్రెస్ పార్టీ.. తమ ఏడాది పరిపాలనపై ప్రతి జిల్లాలోనూ విజయోత్సవ సభలు నిర్వహిస్తోంది. కరెక్టుగా, డిసెంబర్ 9నే అసెంబ్లీ సమావేశాలు కూడా మొదలుకానున్నాయి. దీంతో, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను మరిచిపోవద్దనీ.. సభకు హాజరుకావాలనీ.. కేసిఆర్ రాకకోసం, ఎక్కిన వేదికమీదల్లా పిలుపునిస్తున్నారు, సవాల్ చేస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. అందుకు ధీటుగా సీఎంపై%ా% రివర్స్ కౌంటర్లు వేస్తున్నారు బీఆర్ఎస్ అగ్రనేతలు. అయితే, ఎంత రాజకీయ వేడి రాజుకున్నా.. కేసీఆర్ బయటికి రాకపోవడం గులాబీ శ్రేణులను కాసింత కలవరపెడుతోందనే చెప్పాలి. అయితే, నియోజకవర్గాలవారీగా పార్టీ కార్యకర్తలు, నేతలు.. ఫామ్ హౌస్‌కి వెళ్లి కేసీఆర్‌ని కలుస్తూనే ఉండటం విశేషం.

**ఈ దఫా సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారా?..** నేతలు,కార్యకర్తలతో వరుసగా భేటీ అవుతున్న కేసీఆర్.. ఈ దఫా సమావేశాలకు హాజరవుతారా? ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారా? అన్నదే ఇప్పుడు సస్పెన్స్‌గా మారింది. ఇప్పటికే ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్న భారత రాష్ట్ర సమితికి.. కేసీఆర్ రాక మరింత జోష్ తీసుకొస్తుందనడంలో సందేహం లేదు. అయితే, ఆయన రాకపై, బీఆర్ఎస్ వర్గాల్లోనూ స్పష్టత కనిపించడం లేదు. అయితే, అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహిస్తారు? ఏయే బిల్లులు సభలో ప్రవేశపెట్టనున్నారు? అనే విషయాలపై పూర్తిషెడ్యూల్ తెలిసాక కేసీఆర్ నిర్ణయం తీసుకుంటారని పార్టీవర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరైనా, ఆయనకు తగినప్రాధాన్యత ఉంటుందా? సభలో కేసీఆర్‌కు మైకు ఇవ్వకుండా ప్రభుత్వం అవమానిస్తే ఎలా? అనే అంశాలపై కూడా గులాబీ పార్టీ చర్చించుకుంటోంది. ఏదేమైనా, అధినేత ఆగమనానికి సమయం ఆసన్నమైందన్నది పార్టీ శ్రేణుల అభిప్రాయంగా గెలుస్తోంది. మరి, గులాబీ బాస్ ఏం చేస్తారో చూడాలి.

## వామ్మో.. ఇది ఇంత ఉంది ఏంట్రా..

**పరుగులు తీసిన జనం**

**నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం మైలారం పరిసర ప్రాంతాల్లో స్థానికులకు ఓ భారీ పైథాన్ కనిపించింది. దాని పొడవు సుమారుగా 15 అడుగులు ఉంది. దీంతో భయాందోళనకు గురైన స్థానికులు నిజామాబాద్? పట్టణానికి చెందిన స్నేక్ క్యాచర్ మల్లేశ్?కు సమాచారమిచ్చారు.**



ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 15 అడుగుల పొడవున్న కొండ చిలువ నిజామాబాద్ జిల్లా మైలారం గ్రామంలో హల్ చల్ చేసింది.. దట్టమైన అడవుల్లో కనిపించే భారీ కొండచిలువ జనావాసాల మధ్యన ప్రత్యక్షమైంది.. ఈ అతి పొడవైన కొండ చిలువను చూసి జనాలు భయంతో పరుగులు తీశారు. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం అటవీ ప్రాంతాలకు పెట్టింది పేరు.. ఇక్కడ తరచుగా వన్యప్రాణులు పాములు జనావాసాల మధ్య కనిపిస్తుంటాయి.. చిన్న చిన్న పాములు విష పాములు అప్పుడప్పుడు కనిపించడం ఇక్కడ సర్వసాధారణం.. ఇక్కడి ప్రజలు కూడా పెద్దగా వాటిని పట్టించుకోరు.. కానీ ఏకంగా 15 అడుగుల పొడవున్న కొండచిలువ ప్రత్యక్షం అవడంతో జనం ఒక్కసారిగా అవాక్కయ్యారు. భయంతో పరుగులు తీశారు. నిజామాబాద్ పట్టణానికి చెందిన స్నేక్ క్యాచర్ మల్లేశ్‌కు సమాచారమిచ్చారు. ఆయన వెంటనే కొండ చిలువ ఉన్న ప్రాంతానికి చేరుకుని సుమారు గంటపాటు శ్రమించి దాన్ని పట్టుకున్నారు. పదిహేను అడుగుల పొడవు ఉన్న ఈ పామును సురక్షితంగా దగ్గరలోని దట్టమైన అడవి ప్రాంతంలో వదిలిపెట్టారు.

## రూ.50 కే నోరూరించే వేడివేడి బిర్యానీ.. కట్ చేస్తే ఇది సీన్..

గతంలో సిటీల్లోకి వెళ్తేనే బిర్యానీ దొరికే పరిస్థితి ఉండేది. ఇప్పుడు రూరల్ ప్రాంతాల్లోనూ నోరూరించే బిర్యానీలు లభిస్తున్నాయి. సరసమైన ధరలకే విభిన్న రకాల బిర్యానీలను అందిస్తున్నారు. అయితే ప్రస్తుతం చికెన్ ధర ఎక్కువగా ఉంది.. ఈ సమయంలో.. అత్యల్ప ధరకే చికెన్ బిర్యాని ఇస్తుంటే.. ఇంకేం కావాలి చెప్పండి. జనాలు ఎగబడిపోతారు కదా.. తాజాగా ఇదే జరిగింది..కొత్త సినిమా రిలీజ్ అయితే టికెట్స్ కోసం క్యూ లైన్‌లో ఎలా ఎగబడతారో..ఇక్కడ బిర్యాని కోసం అలా ఎగబడ్డారు. అందుకే కారణం 50 రూపాయలకే బిర్యానీ అందించడం. కేవలం 50 రూపాయలకే చికెన్ బిర్యానీ అని ఒక హోటల్ యజమాని ప్రకటించడంతో, ఆ హోటల్ ముందు బిర్యాని ప్రియులు బారులు తీరి బిర్యానీ కోసం ఎగబడటంతో ఆ ప్రాంతం కోలాహలంగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం కేంద్రంలోని భగత్ సింగ్ సెంటర్లో నాయుడు హోటల్‌ను నూతనంగా బుధవారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ సందర్భంగా బిర్యాని ప్రియులకు నాయుడు హోటల్ యాజమాన్యం బంపర్ ఆఫర్ ప్రకటించింది. 50 రూపాయలకే చికెన్ బిర్యానీ అంటూ ఆఫర్ ఇవ్వడంతో..అలా చెప్పారో లేదో..ఇంకేముంది..పిల్లా పాపలను..ఎత్తుక్కొని మరీ తమ వంతు వచ్చేదాకా క్యూలైన్‌లో నిల్చున్నారు చాలామంది..అసలే చికెన్ ధరలు ఇక్కడ ఎక్కువగా ఉండటంతో బిర్యాని ప్రియులు ఉదయం నుండే హోటల్ వద్ద బారులు తీరారు. బిర్యానీ కూడా రుచికరంగా ఉండటంతో ఆ నోట ఈ నోట పట్టణమంతా ఈ బంపర్ ఆఫర్ ధారాళంగా వ్యాపించడంతో పట్టణ ప్రజలు క్యూలైన్లలో బారులు తీరి ఈ బంపర్ ఆఫర్‌ను వినియోగించుకున్నారు. హోటల్ యజమాని నాయుడు మాట్లాడుతూ తాను నూతనంగా ఉపాధి కోసం ఏర్పాటు చేసుకున్న హోటల్‌కు గుర్తింపు రావాలని 50 రూపాయలకే చికెన్ బిర్యానీ అని ఆఫర్ పెట్టామని.. కానీ ఇంత భారీ స్పందన వస్తుందని తాను కూడా ఊహించలేదని చెబుతున్నాడు. ఆఫర్ దెబ్బకు కేజీల కేజీల చికెన్ బిర్యాని వండి పెట్టాల్సి వచ్చిందట.

# మెడికల్ విద్యార్థి ఆత్మహత్య

**రాయదుర్గం డిసెంబర్ 04 సూర్య న్యూస్** పట్టణ శివారులోని పై తోట వద్ద రైలు నుండి దూకి డాక్టర్ కావలసిన తనుజ అనే యువతి ఆత్మహత్య, వివరాల్లోకి వెళితే కర్ణాటక



రాష్ట్రంలోని గుల్బర్గా జిల్లా సేడం పట్టడానికి చెందిన తనుజ అనే వ్యక్తి ఇటీవల డాక్టర్ కోర్స్ కోసం పరీక్షలు రాసింది.సీటు రాకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తల్లిదండ్రులు తెలిపారు,గత రెండు రోజుల నుంచి తనకు తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా వివరించింది హెూస్పేట నుండి బెంగళూరుకు వెళ్తున్న ట్రైన్ లో ప్రయాణిస్తూ రాయదుర్గం పట్టణ శివారు ప్రాంతాల్లోని పై తోట వద్ద రైలు నుండి దూకి అగత్యానికి పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.బుధవారం ఉదయం రైల్వే గ్యాంగ్ మ్యాన్ నగేష్ విధులు నిర్వహిస్తూ శవమై పడిన తనుజ వివరాలు స్థానిక రైల్వే స్టేషన్ కు సమాచారం అందించారు, దీంతో సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు తమ కూతురే తనూజ గుర్తించి శోకసముద్రంలో మునిగిపోయారు,పూర్తి వివరాలు రైల్వే పోలీసులు తేల్చాల్సి ఉంది.

### నజీర్ ఖాన్ కుటుంబ సభ్యులను

# పరామర్శించిన వేదవ్యాస్

**పెడన డిసెంబర్ 04 సూర్య న్యూస్:** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వైయస్ఆర్ సీపీ నాయకుడు, జామియా మసీదు సెక్రటరీ నజీర్ ఖాన్ కుటుంబ సభ్యులను రాష్ట్ర



టిడిపి ఉపాధ్యక్షులు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేద వ్యాస్ బుధవారం పరామర్శిం చారు. గతంలో వేదవ్యాస్ కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా పనిచేస్తున్నప్పటినుండి నజీర్ ఖాన్ పార్టీలో పని చేస్తూ ఆయన కోసం శ్రమించిన వారిలో ఒకరు. వేదవ్యాస్ తో సన్నిహితంగా ఉండేవారు. ఈ నేపథ్యంలో నజీర్ ఖాన్ ఇటీవల మరణించ డం తో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వేదవ్యాస్ పెడనకు విచ్చేశారు. వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నజీర్ ఖాన్ లేకపోవటం చాలా బాధాకరమని మీకు తీరని లోటు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నజీర్ ఖాన్ కుమారుని ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. వేద వ్యాసుతోపాటు వరుడు రామకృష్ణ, నజీర్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

### బంగ్లాదేశ్‌లో హిందువుల (మైనారిటీ )లపై జరుగుతున్న

# దాడులను అరికట్టాలి

**హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో పాడేరు గేట్ ముందు ర్యాలీ,ధర్నా**

**పాడేరు డిసెంబర్ 04 సూర్య న్యూస్:** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులు, హత్యా, హత్యాచారాలను అరికట్టాలని హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో పాడేరు






సాయిబాబా గుడి దగ్గర నుంచి ఐటీడీఏ గేటు వరకు భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. అనంతరం హిందూ ఐక్య వేదిక కన్వీనర్ మినుముల గోపాల పాత్రుడు మాట్లాడుతూ... బంగ్ల దేశ్ లో నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఆ దేశం లో వున్నా హిందూ, క్రైస్తవ మైనారిటీ ప్రజలపై మూక దాడులు పెరిగాయన్నారు, ముఖ్యం గా హిందూ యువతులపై అత్యాచారాలు, హత్యలు పెట్రేగి పోయాయాని ఆవేదన వ్యక్తం చేసారు, అనేక మంది మహిలాల తాళి బోట్లను తెంచి కొంతమంది ఉగ్రవాద ముస్కరులు మానసిక ఆనందం పొందుతున్నారని అన్నారు,ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా 44 దేశాల్లో జరుగుతున్న నిరసన ర్యాలీ లో భాగంగా ఈ రోజు అల్లూరి జిల్లా లోని పాడేరు పట్టణం లో ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు,అక్రమంగా అరెస్ట్ చేసిన ఇస్కాన్ మత ప్రచారక్ కృష్ణ దాస్ ను వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేసారు,ఆపదలో వున్నా బంగ్లా దేశ్ కు సహాయం చేసిన ఇష్కాన్ సంస్థ ను ఉగ్రవాద సంస్థ గా అభివర్ణించడం సమంజసం కాదన్నారు, ర్యాలీ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ మరియు ఐటీడీఏ ఏఓ కు వినతిపత్రం అందించి భారత రాష్ట్ర పతికి అందజేయాలనీ కోరారు, ఈ కార్యక్రమం లో హిందూ ఐక్య వేదిక ధార్మిక ప్రతి నిధులు కురుస ఉమా మహేశ్వర రావు, పాంగి రాజారావు, సల్ల రామకృష్ణ, శాంత కుమారి,రాఘవేంద్ర రావు,మత్స్య కొండ బాబు, ఏంఏంఎల్ పాత్రుడు, అంగనైని ఆనంద్, సూర్య, యోగి, కామరాజు, మచ్చుమ్మ, రవి చంద్ర, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### బహిరంగ ప్రదేశాల్లో...

# మూత్ర విసర్జన చేయరాదు

**పామిడి డిసెంబర్ 04 సూర్య న్యూస్** ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా పామిడి జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు నందు బుధవారం అవగాహన




కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో తేజుష్ణ అధికారులు మాట్లాడుతూ మరుగుదొడ్లు ప్రతి ఒక్కరికి ఉండాలని వాటిని సజావుగా వినియోగించుకోవాలని బహిరంగ మలవిసర్జన నిర్మూలించాలని,బహిరంగ మలమూత్రము విసర్జించడం వల్ల దానిమీద ఈగలు వాలి అవి మన తినే ఆహార పదార్థాలు మీద వలడం వల్ల మనకు అనేక రోగాల వస్తాయి.దీన్ని ఆడికమించాలంటే మరుగుదొడ్లు వాడడమే. మన ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు బయట ప్రదేశాలలో మనం మూత్ర విసర్జన చేయకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోవిస్తరణ అధికారి రాజేంద్ర కృష్ణ కుమార్ ,మండల ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీయరు తిరుపాల్ నాయక్ మండల కోఆర్డినేటర్ రవీంద్ర,పంచాయతీ సెక్రెటరీ షామిర్ ,రాధ మహిళ మండలి లలిత నగేష్ ,ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అందంగా తీర్చిదిద్దాలి

**పిల్లలకు నాణ్యమైన విద్య పోషకాలతో కూడిన ఆహారం అందేలా చూడాల్సిన బాధ్యత సీడీపీవోలదే**

**రూ. 10.25 లక్షలతో బొబ్బిళ్ళపాడు లో అంగన్వాడి భవనము మినీ ప్రారంభోత్సవంలో ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 04 సూర్య న్యూస్** నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం బొబ్బిళ్ళపాడు అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అందంగా తీర్చిదిద్దాలని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం బొబ్బిళ్ళపాడు గ్రామంలో రూ. 10.25 లక్షలతో అంగనవాడి భవనము మినీ -%××% ను ప్రారంభించారు. దీనిలో ఉపాధి హామీ నిధులు ఐదు లక్షలు, %చీ=ఖవీ% నిధులు నాలుగు లక్షలు గ్రామపంచాయతీ నిధులు రూ. 1.25 లక్షలు వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు పోషణ నిర్వహణ ప్రగతిపై తో పాటు అంగన్‌వాడీ కేంద్రానికి లోపల వెలుపల అందమైన రంగులు వేయించాలన్నారు. అందమైన చిత్రాలు ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు, వైట్‌బోర్డు, ఆటపరికరాలు పాఠ్యపుస్తకాలు కుర్చీలు



తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ పనులను ఎంపీడీవోలు వేగవంతంగా చేయించాలన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య పోషకాలతో కూడిన ఆహారం అందేలా చూడాల్సిన బాధ్యత సీడీపీవోలదే అన్నారు. కేంద్రాల్లో పండించిన ఆకు కాయ గూరలను పిల్లలు తీసుకొనే ఆహారంలో వినియోగించాల



న్నారు. అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తా నని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

### కార్యాలయానికి కంప్యూటర్ లు

# అందచేసిన ఆలయ చైర్మన్

**హిందూపురం డిసెంబర్ 04సూర్య న్యూస్** హిందూపురం నియోజకవర్గం లేపాక్షి మండల కేంద్రం లోని మండల ప్రజలకు మరియు రైతులకు మరింత మెరుగైన సేవలు



అందజేయాలనె సదుదేశం తొ మండల రెవిన్యూ కార్యాలయానికి కంప్యూటర్ లు అవసరమని తెలియజేసిన వెంటనే రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధినేత సమాజ సేవకులు లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్ రెండు కంప్యూటర్ లు మండల తహసీల్దార్ సౌజన్య లక్ష్మి కు బుధవారం కార్యాలయం నందు అందజేయడం జరిగింది.నియోజకవర్గం వ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలకు నిధులు అందించిప్రజల మన్ననలు పొంద్దిన ఆలయ చెర్మన్ లేపాక్షి లొ కూడా ప్రజలు సేవ సౌకర్యం కొరకు తహసీల్దార్ కార్యాలయం కు కంప్యూటర్ లు అందజేసిన లేపాక్షి ఆలయ చైర్మన్ శ్రీ రమానందన్ కు తహసీల్దార్ సౌజన్య లక్ష్మి రెవిన్యూ కార్యాలయం సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

### మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయని

# రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేస్



**కృష్ణా /అవనిగడ్డ బ్యూరో డిసెంబర్ 04సూర్య న్యూస్ :** ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయని రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.బుధవారం అవనిగడ్డ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి ధాన్యం పరిశీలించారు. అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదుతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొందరు దళారులు, మిల్లర్లు అలజడి సృష్టించి రైతులను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా ఇప్పటికే రాష్ట్రంలో రూ.280 కోట్ల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. కృష్ణాజిల్లాలో 1,24 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు 24 గంటల్లో 93 శాతం మందికి సొమ్ము చెల్లించినట్లు తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని సమన్వయ పరుచు కుంటూ ఎక్కడ పొరపాట్లు,లోటుపాట్లకు తావులేకుండా కొనుగోళ్లు విజయవంతం చేస్తామన్నారు.

### పశు వైద్యం నిర్వహించిన

# ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



**మహానంది డిసెంబర్ 04 సూర్య న్యూస్:** మహానంది వ్యవసాయ కళాశాల జాతీయ సేవ పథకం ప్రత్యేక శిబిరం లో భాగంగా బుధవారం మహానంది మండలం అల్లినగరం గ్రామంలో పశు వైద్య కార్యక్రమం నిర్వహించారు. ఈ పశు వైద్య శిబిరంలో డాక్టర్ కరుణాకర్ , డాక్టర్ గౌతమి పశువులకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పశు యజమానులకు సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పశువులకు సరైన సమయంలో సరైన చికిత్సలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పశువుల శుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలకు సున్నం వేశారు, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవి, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ ఫరీదా, డాక్టర్ ఉమామహేశ్వరి, చంద్రశేఖర్, గ్రామ సెక్రెటరీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదు

**మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 15 రోజులు జైలు శిక్ష**

**నంద్యాల డిసెంబర్ 04సూర్య న్యూస్ :** నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ వద్ద నంద్యాల రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ ఇస్మాయెల్ వారి సిబ్బందిచే డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ చేయచుండగా మద్యం సేవించి ఉండి రోడ్డుపైన వాహనాలు నడుపుతూ పట్టు పడిన వ్యక్తిని పామన్నగారి నరసింహులు విచారించి స్వాధీనంలోనికి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టు నందు చార్జి షీట్ దాఖలు చేసి, నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఆర్.రామభూపాల్ రెడ్డి ముందు హాజరుపరచగా జడ్జి ముద్దాయి లకు 15 రోజులు జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరం. మద్యం సేవించి వాహనం నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి మరణించే అవకాశం ఉంది. కావున మీరు ప్రమాదంలో పడటమేకాకుండా ఇతరులను కూడా ప్రమాదంలో పడవేసే అవకాశం ఉంటుంది. కావున మద్యం సేవించి వాహనం నడపరాదని విజ్ఞప్తి చేశారు.

### రైతాంగాన్ని ఆదుకోవడంలో అన్ని ప్రజా సంఘాలు

# సంఘటితం కావాలి-ఏపీ రైతు కూలి సంఘం

**రాయదుర్గం డిసెంబర్0 4 సూర్య న్యూస్ :** రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రతి ఒక్క రైతు అనుబంధ సంఘాలన్నీ సంఘటితమై రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ఏపీ రైతు కూలి





సంఘం సహాయ కార్యదర్శి జి సునీత అభిప్రాయపడ్డారు.బుధవారం రాయదుర్గం పట్టణంలోని ఏపీ ఎన్జీవో లో రైతాంగ సమస్యలపై రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కర్ణాటక రైతు సంఘం అధ్యక్షులు మాధవరెడ్డి రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి దస్తగిరి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై రైతుల సమస్యలపై సమీక్షించారు. అనంతరం వారు రైతులను ద్వేషించి మాట్లాడుతూ, రైతులు కూలీలు వివిధ చేతృత్తులు నిత్యం పెరుగుతున్న ధరలతో సతమతమవుతున్నారని వివరించారు, దేశానికి వెన్నెముకైన రైతులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర లేక తీవ్ర నష్టాల బాటలో ఉన్నారన్నారు.రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మగట్ట కనేకల్ బొమ్మనహాల్ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. దేశంలో చిన్న సన్నకారు రైతులు వ్యవసాయ కూలీలు కేవలం వ్యవసాయాన్ని భూమిని నమ్ముకుని జీవిస్తున్నారని అయితే సకాలంలో అతిథి అనావృష్టి వల్ల వంటలు దెబ్బతింటున్నాయన్నారు దీంతోపాటు పంటలు పండితే గిట్టుబాటు ధర లేక రైతులు నష్టాలతో అప్పుల్లో ఊరుకునే పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు, వ్యవసాయం కుంటుపడంతో రైతులు సైతం కర్ణాటక ప్రాంతాలకు వలసల వెళ్లి జీవనాన్ని గడపాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రైతు లేనిదే దేశ రాష్ట్ర పురోగతి లేదని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కారణమన్నారు, కాలానుగుణంగా వ్యవసాయ వ్యవస్థ నిర్వీర్యం అయిపోతుందన్నారు.ఇప్పటికైనా రైతాంగాని ఆదుకోవడంలో అన్ని ప్రజాసంఘాలు పటిష్టంగా భాగస్వామ్య వైశిస్తూ దేశ ప్రగతికి పాటుపడాలని వారు వివరించారు.

# మాటిస్తున్నాను..ప్రతీ ధాన్యం గింజ కొంటాం

**పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

**కృష్ణా /చల్లపల్లి బ్యూరో డిసెంబర్ 04 సూర్య న్యూస్ :** మాటిస్తున్నాను... ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తాం. రైతుల ఆధారపడొద్దు అంటూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులకు హామీ ఇచ్చారు. ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో చల్లపల్లి మండలంలో తడిసిన వరి ధాన్యాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చివరిగింజ వరకు మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ రైతు సేవా కేంద్రంలో తేమ శాతానికి, రైస్ మిల్లర్ల దగ్గర తేమ శాతానికి వ్యత్యాసం ఉంటుందని, అన్ని రకాల ధాన్యాన్ని మిల్లర్స్ కొనుగోలు చేయడం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రైతు సేవా కేంద్రం నారమ్స్ ప్రకారంమిల్లర్లు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రికి వివరించారు.దానికి స్పందించిన మంత్రి మనోహర్ రైతు సేవా కేంద్రంలో ఇచ్చిన తేమ శాతమే ప్రామాణికమని, మిల్లర్లు ఇబ్బంది పెడితే తెలియజేయాలనీ వారిని బ్లాక్లిస్టులో



పెడతామని హెచ్చరించారు.సాయంత్రం లోపు ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, 24 గంటల్లోపే ప్రభుత్వం నుండి రైతు ఖాతాకి డబ్బులు జమ చేసే ప్రక్రియ జరుగుతుందని రైతులు ఎవరు అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు.ఇప్పటివరకు 2100 కోట్ల రూపాయల ధాన్యం కొనుగోలు చేశామని, 2050 కోట్లు ఒక్కరోజులో చెల్లించామని మంత్రి పేర్కొన్నారు. ఒక అవనిగడ్డ నియోజకవర్గం లోనే 25 కోట్ల 89 లక్షలు చెల్లించినట్లు వివరించారు. 30 నుండి 40 రోజుల్లో జరగాల్సిన ప్రక్రియ హడావుడిగా మూడు రోజుల్లో జరగడంతో గోతాలు, ట్రాన్స్పోర్ట్, మద్దతు ధర, నెంబర్ల విషయాల్లో కొంత ఇబ్బందులు జరిగాయని, వాటన్నిటిని సరిచేస్తామని హామీ ఇచ్చారు.ఇప్పటికే జిల్లాలో రైస్ మిల్లర్లతో మాట్లాడామని, రైతు ధాన్యం తీసుకొస్తే కొనాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, రైస్ మిల్లర్లకు ఉందని, రైతును ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరించారు.రైతులు దళారులను ప్రోత్సహించవద్దని చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, రైతు నాయకులు వేమూరి రత్నగిరి రావు, అట్లూరి వెంకటేశ్వరరావు, కొర్రపాటి ముఖర్జీ,చంద్ర సుబ్బారావు, నక్కా శ్రీను, ఉప్పల ఏడుకొండలు, మండలి రాజా బాబు, మోర్ల రాంబాబు, నిడమానూరు దిలీప్, యార్లగడ శ్రీనివాసరావు, మోర్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి జోలికి వెళ్లొద్దు బంగారు భవిష్యత్
# నాశనం చేసుకోవద్దు

**యువతకు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి హితవు**

**పాడేరు డిసెంబర్ 04 సూర్య న్యూస్:** గంజాయి జోలికి వెళ్లొద్దు బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని యువతకు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి హితవు



పలికారు. బుధవారం ముంచంగిపుట్టి మండలం పెద్దపేటలో గ్రామంలో యువతకు సమాజం పట్ల మంచి పై అవగాహన కలిపించడంలో భాగంగా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి యువతతో మాట్లాడుతూ... గంజాయి జోలికి ఎవ్వరు వెళ్ళవద్దని పంచాయతీ పరిదిలో ఎవరైనా గంజాయి సరఫరా చేస్తే సమాచారం ఇవ్వాలని, గంజాయి వ్యాపారం చేస్తే భవిష్యత్ నాశనం అవుతుందని, గంజాయి వ్యాపారం చేసిన వారు కుటుంబాలకు దూరంగా సెంట్రల్ జైల్లో ఉండే పరిస్థితి చూస్తున్నామని, గంజాయి సాగు కన్నా పూర్వపు పంటలు పసుపు, పిప్పళ్ళు, రాజ్మా, చోళలు, సామలు, కాఫీ, మిర్యాలు, వరి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. గంజాయి వ్యాపారం చేసిన వారు ఎంతటివారైనా ప్రభుత్వం ఉపేక్షించబోదని హెచ్చరించారు. వ్యవసాయ పంటలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి పంట దిగుబడి వైపు మక్కువ కనబరచాలని యువ రైతులే దేశానికి వెన్నెముక అన్నారు. కావున ప్రజలు ,యువకులు చెడు అలవాట్లు మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గిరీష్, తెలుగుదేశం పార్టీ నాయకులు లైకోన్, చవిట్య గోపాల్, సత్తి ,వార్డు మెంబర్ రామకృష్ణ ,వైస్ సర్పంచ్ మధు సహదేవ్, తదితరులు పాల్గొన్నారు.

## పాత బస్టాండ్ ఎన్ జి ఓ భవనం, ఐటిడిఏ డ్రైవర్స్ భవన సముదాయాలు
# గిరిజన నిరుద్యోగులకు కేటాయించాలి

**ఎన్ జి ఓ నిర్వాహకులు చొరవ తీసుకోవాలి: గిరిజన నిరుద్యోగ యువత**

**పాడేరు డిసెంబర్ 04 సూర్య న్యూస్:** గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లేక అల్లాడుతు ఉన్నత చదువులు చదివి కూడా ఉద్యోగ అవకాశాలు రాక బ్రతుకు తెరువు





కోసం పొట్ట కూటి కోసం భార్య పిల్లలను వదలేసి ఇతరేతర ప్రాంతాలకు వెళ్లి కూలీలుగా మారుతున్నారు. ఈ ప్రాంతానికి వుండాల్సిన వారు ఎక్కడో ఉంటున్నారు. వేరే ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడ ఉంటూ గిరిజనులకు మోసం చేస్తూ వ్యాపార లాభాలు ఆర్జిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ఈ ప్రాంత నిరుద్యోగులకు లోకాల్ల సహకరించక పోవడమే ఇందుకు కారణం...? కాని రోజు రోజుకు గిరిజనులకు గిరిజనేతరులకు మధ్య వైర్యాం పెరుగుతుంది. ఇదివరకు పాడేరు పట్టణంలో రోడ్ విస్తరణ పనులు చేయాలనే ఉద్దేశంతో ల్యాండ్ మార్క్ చేశారు. వారి దుకాణా సముదాయాలు పోతుందనే భావనతో ఆపేందుకు కుట్ర చేసే క్రమంలో గిరిజనేతరులు అమరావతి ప్రయాణం అయ్యారు. దీంతో లోకాల్గా వర్తక సంఘం నేతలకు. గిరిజనులకు మధ్య పోరాటం మొదలై అడ్డుకొనే వర్తక సంఘం నేతల దుకాణాల్లో గిరిజనులు క్రయ విక్రయాలు జరగకూడదని జె ఏ సి తీర్మానం చేసి ఆమోదం తెలిపింది.... కాగా ఇదే గిరిజన ప్రాంతంలో పాడేరు జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ లో ఎన్ జి ఓ భవన సముదాయం , మరియు క్రింద బజారు బి ఎస్ ఎన్ ఎల్ కార్యాలయం దగ్గర ఐటిడిఏ డ్రైవర్స్ ఉద్యోగుల సంఘ భవన్లో ప్రస్తుతం కొన్ని దుకాణాలు ఏళ్ల తరబడి గిరిజనేతరులకు ఇచ్చారు. దాంతో అక్కడే తిష్ట వేసి ఖాళీ చేయడానికి ముందుకు రాకుంటున్నారు. కాలి చేసి ఇస్తే కొంత మంది గిరిజన నిరుద్యోగ యువత కలిసి లోకల్గా ఉంటూ వ్యాపారం చేసుకోవాలని ముందుకు వస్తున్నారు వీళ్లకు సహకారం చేస్తే ఉపాధి పొందే అవకాశం ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎన్ జి ఓ భవన నిర్వాహకులు స్పందిస్తూ ఎన్ జి ఓ భవనం, ఐ టి డి ఏ డ్రైవర్స్ ఉద్యోగుల భవనం లో ఉన్న వ్యాపార సముదాయా దుకాణాలు ఖాళీ చేసి యువతకు ఇవ్వాలని నిరుద్యోగ యువత కోరుతూన్నారు... కాగా నిరుద్యోగులా ఆవేదన అర్థం చేసుకొని స్పందిస్తారో లేదో వేచిఉండాల్సి ఉంది.

## రెవిన్యూ సదస్సులు ప్రణాళిక బద్ధంగా
# నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్లతో రెవిన్యూ మంత్రి వీడియో కాన్ఫరెన్స్**

**కృష్ణా /మచిలీపట్నం బ్యూరో డిసెంబర్ 04 సూర్య న్యూస్ :** ఈనెల 6వ తేదీ నుంచి రెవిన్యూ సదస్సులు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ రెవిన్యూ ముఖ్యకార్యదర్శి ఆర్పి సిసోడియ, భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) జయలక్ష్మి తదితరులతో కలిసి బుధవారం అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఈనెల 6వ తేదీ నుండి 2025 జనవరి 8 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, ప్రజల యొక్క భూ సమస్యలు, రీ సర్వే సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. జిల్లాలో రెవెన్యూ సదస్సుల సిద్ధపాటు ఏర్పాట్లపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్లో వివరిస్తూ జిల్లాలో మొత్తం 495 గ్రామాలకు గాను 290 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసినట్లు, ఇందుకు సంబంధించిన గ్రామసభలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. ఈనెల 6వ తేదీ నుంచి జిల్లాలో రెవెన్యూ సదస్సులు నిర్వహించుటకు షెడ్యూల్ రూపొందించినట్లు తెలిపారు, ముందుగా రీ సర్వే జరగని గ్రామాల్లో, తదుపరి సర్వే పూర్తయిన గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో సచివాలయం సిబ్బందితో రెవెన్యూ సదస్సులలో కౌంటర్లు ఏర్పాటు చేసి, భూ సమస్యలపై అర్జీలు స్వీకరించి వాటికి రసీదులు ఇచ్చేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఆర్ ఓ కె చంద్రశేఖర రావు, సర్వే ఏడి జోషిలా, సంబంధిత సెక్షన్ సిబ్బంది సుభాష్, నారాయణ పాల్గొన్నారు.

## చింతల వీధి పంచాయతీ లో ప్రభుత్వ భూముల్లో వేసినా
# హెచ్చరిక బోర్డులు ఏమైనట్లు..!

**పంచాయతీ, రెవిన్యూ అధికార్లు కుమ్మక్కై తొలగించడం వాస్తవం కాదా...!**

**తవ్వేకొద్దీ బండారాలు మరెన్నో...సూర్య న్యూస్ ప్రత్యేక కథనం -4**

**పాడేరు డిసెంబర్ 04 సూర్య న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న చింతల వీధి పంచాయతీ లో జరిగిన భూ దందాలను తవ్వేకొద్దీ బండారాలు మరెన్నో బయట పడుతూనే ఉన్నాయి. గతంలో పంచాయతీ, రెవిన్యూ అధికార్లు సంయుక్తంగా దగ్గరుండి పంచాయతీ బౌండ్రి రికార్డ్స్ తీసుకొని సర్వేలు చేసి పక్కగ ఇది గ్రామ కంఠం, ప్రభుత్వ భూమన్ని ఒకటికి రెండుసార్లు సరిచూస్తు సర్వే నెంబర్లు తో ఫ్లెక్సీలు వేసి మరి ఆక్రమణ నిర్మాణాలు చేస్తున్న స్థలాలకు ఈ స్థలం ప్రభుత్వ స్థలమని, ఎవరైనా అన్యాక్రాంతం చేయడం గాని, ఆక్రమించడం గాని చేస్తే శిక్ష హర్హులని ప్రకటిస్తూ హెచ్చరిక బోర్డులు పెట్టించారు. దీంతో గత కొంతకాలం భూ అక్రమ దారులు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు కానీ. గతంలో ఇక్కడ పనిచేసినవిఆర్వో, మండల రెవిన్యూ అధికార్లు భూ అక్రమ దారులతో కుమ్మక్కై రాత్రికి రాత్రే పెట్టినా హెచ్చరిక బోర్డులు తొలగిస్తూ వాళ్లకు సహకరించడంతో ప్రభుత్వ సెలవు దినల్లో నిర్మాణాలు వేగవంతం చేసి నిర్మాణాలు శర వేగంగా జరిగిపోయింది. కాగా ఇక్కడ ఇద్దరు అధికార్లే ఆడింది ఆట పాడింది పాటగా కొనసాగుతుంది . నిర్మించిన వాటిలో వీళ్లకు కూడా చెరో దుకాణాలు ఏర్పాటు చేసుకోవడం




గమనార్హం. వాస్తవానికి ఒకసారి ఏదైనా స్థలానికి రెవిన్యూ అధికార్లు హెచ్చరిక బార్డులు పెట్టినా తరువాత దాన్ని తొలగించే అధికారం ఎవ్వరికీ లేదు..తొలగించాలంటే మండల రెవిన్యూ అధికారి కి మాత్రమే తొలగించే అధికారం ఉంటుంది. అటువంటిది చింతల వీధి పంచాయతీ పరిధిలో పక్కగా సర్వే చేసి నిర్మాణాలు ఆపాలని హెచ్చరిక బోర్డులు పెట్టీ చివరకు తొలగించడం వెనక ఎవరి హస్తం ఉన్నట్లు..? అధికార్లు అమ్ముడు పోయారు అనడానికి ఇది చాలదా...? కాగా ఇద్దరు అధికారులే ఇంతటి ఘాతుకానికి పాల్పడ్డారు అని పంచాయతీ ప్రజలు పబ్లిక్ గా ఆరోపణలు చేయడం పలు అనుమానాలకు తావిస్తుంది. చింతల వీధి పంచాయతీ పరిధిలో జరిగిన భూ దందాలా పై తవ్వేకొద్దీ అనేక బండారాలు బయట పడుతూనే ఉన్నాయి. జిల్లా లో ఎక్కడ లేనంత భూ దందాలు చింతల వీధి పంచాయతీ పరిధిలో జరుగుతున్న జిల్లా స్థాయి అధికార్లు చర్యలు తీసుకోవాడానికి వెనుకంజ వేస్తున్నారంటే భారీ మొత్తంలో డబ్బు చేతులు మారిందని స్పష్టంగా అర్థం అవుతుంది. ఇప్పటికైనా హెచ్చరిక బోర్డుల మాయ చేసి నిర్మాణాలు చేపట్టడానికి సహకరించిన ఆ ఇద్దరు అధికార్లపై ఉన్నత స్థాయి అధికార్లు చర్యలు తీసుకోకొంటారో లేదో వేచిచూడాల్సిందే...

## తిరుపతిలో డిసెంబర్ 11 న జరిగే రాష్ట్రస్థాయి కళా ప్రదర్శనకు
# వేలాదిగా తరలిరండి

**శ్రీశ్రీశ్రీ విజయ శంకర స్వామి పిలుపు**

**మహానంది డిసెంబర్ 04 సూర్య న్యూస్:** జానపద కళా కారుల, భజన బృందాల జిల్లా సమన్వయ కమిటీ సమావేశం బుధవారం మహానంది క్షేత్రంలో జరిగినది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి. శ్రీశ్రీశ్రీ విజయ




శంకర స్వామి కళాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ మహానంది పుణ్యక్షేత్రం నందు నిత్యం 365 రోజులు భజనలు జరగాలని, అందుకు దేవస్థానం వారు భజన బృందాలకు ,కళాకారులకు అవకాశం కల్పించాలని, పెరిగిన విష సంస్కృతి వల్ల కనుమరుగవుతున్న ప్రాచీన కళ లు చెక్కభజన , కోలాటం, తాళంభజనలు , కూచిపూడి, భరతనాట్యం, హరికథ బుర్రకథలాంటి కళ రూపాలను ప్రోత్సహించి, కళాకారులను తయారు చేయుటకు నంద్యాల జిల్లాలోని మహానంది క్షేత్రం కళాఅభివృద్ధి కేంద్రంగా మార్చాలని, అందుకు దేవస్థానం పరిపాలన విభాగం వారు, రాష్ట్ర ప్రభుత్వం వారు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అన్నమయ్య కళాక్షేత్రం ద్వారా తిరుపతిలో నిత్యం శివనామ సంకీర్తనలు జరుపుతున్నామని, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రాచుర్యాన్ని నిత్యం ప్రబోధించిన శ్రీ అన్నమయ్య కళాకారుడి పేరున అన్నమయ్య కళాక్షేత్రాన్ని నిర్మించుటకు డిసెంబర్ 11వ తేదీ బుధవారం గీత జయంతి సందర్భంగా అన్నమయ్య కళాక్షేత్ర పునరంకిత ఉత్సవాల్ని నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో వేలాదిమంది భజన బృందాల సభ్యులు వివిధ రకాల కళారూపాల సభ్యులు తో శోభాయాత్ర నిర్వహించి తిరుమల తిరుపతి దేవస్థానం వారి పరిపాలన విభాగం అధికారికి, మరియు రాష్ట్ర ప్రభుత్వం నకు, దేవాదాయ శాఖ మంత్రి గారికివినతి పత్రాన్ని సమర్పిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అడుగంటి పోతున్న కళారూపాలను ప్రోత్సహించాలని అలాగే ప్రాచీన కళ లను నేటికీ నేర్పుతూ జీవనోపాధి పొందుతున్న గురువులకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని రాష్ట్రంలోని అన్ని భజన బృందాలకు, తిరుపతిలో భజనలు చేయటానికి అవకాశం వచ్చేలా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి మన నంద్యాల జిల్లాలోని మహానంది క్షేత్రాన్ని ప్రాచీన కళల అభివృద్ధి కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని, అందువల్ల మన జిల్లాలోని భజన బృందాలు, కళాకారులు వేలాదిగా డిసెంబర్ 11న జరుగు కళా ప్రదర్శనకు తిరుపతికి తరలి రావాలని విజయ శంకర స్వామీజీ గారు కోరారు. ఈ కార్యక్రమంలో భజన బృందాల సంఘం నంద్యాల జిల్లా నాయకులు నల్లగట్ల వెంకటేశ్వర్లు, శివరామిరెడ్డి, రంగస్వామి, భజన కృష్ణయ్య,, విజయ్ చంద్ర, మద్దిలేటి, పెద్ద సుబ్బరాయుడు,,ఏనుగుల కృష్ణయ్య, చాకలి వెంకటేశ్వర్లు, రామ లచ్చుమ్మ, కుమారి, సుబ్బరాయుడు, రాజనగరం వెంకటసుబ్బయ్యతో పాటు జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చన జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ని ప్రారంభించిన
# టిడిపి నాయకులు

**పామిడి డిసెంబర్ 04 సూర్య న్యూస్** గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సుజల ప్రవంతి వాటర్ ఫాల్స్ ని తెదేపా నాయకుడు కరూర్ శివశంకర్ మంచినీటి పథకాన్ని



ప్రారంభించారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్లాంట్ని సీజ్ చేశారు ఎన్నికల సమయంలో గుమ్మనూరు జయరాం మన పార్టీ అధికారంలోకి వస్తుంది కచ్చితంగా మరల మీరు వాటర్ ప్లాంట్ ని ప్రారంభించుకోవచ్చు అని చెప్పారు చెప్పిన మాట ప్రకారం బుధవారం గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్ములూరు జయరాం పామిడి మండలం ఇన్చార్జి ఈశ్వర్ ఆదేశాల మేరకు వాటర్ ప్లాంట్ని తెలుగుదేశం పార్టీ నాయకులు చేతులు మీదుగా అనంతరం కరూరు శివశంకర్ తెదేపా నాయకులు మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గం లో గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అధికారంలో ఉండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇబ్బందులు పడిన వారందరికీ న్యాయం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు ఎందుకంటే పార్టీ కోసం చాలామంది కష్టపడి ఇబ్బందులు పంటలు దీన్ని గమనించిన ఎమ్మెల్యే అందరికీ న్యాయం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగనాయకులు, రామాంజనేయులు, ఓబుల్ కిష్ట రాజేష్ నాయక్ ,రమేష్ నాయక్, సూరి ,జాఫర్, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పులివెందుల అర్బన్ సిఐగా టి.నరసింహులు

**పులివెందుల డిసెంబర్ 04 సూర్య న్యూస్:** పులివెందుల పట్టణ అర్బన్ సీఐగా టి.నరసింహులు, బుధవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు, రాజంపేట ఎర్రచందనం స్కాడ్ నుంచి బదిలీపై ఆయన పులివెందులకు వచ్చారు. ఇప్పటివరకు అర్బన్ సిఐ గా ఉన్న జీవన్ గంగాధర్ బాబు, అన్నమయ్య జిల్లాకు



బదిలీ అయి వెళ్లారు. ఈ సందర్భంగా సిఐ నరసింహులు, మాట్లాడుతూ పులివెందులలో ప్రజలు ప్రశాంతతకు, అసాంఘిక, శక్తులను అణిచివేసేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ప్రజల కు ఏ సమస్య ఉన్నా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ప్రజా ఫిర్యాదులపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
# చిల్లకల్లులో సబ్ స్టేషన్ వద్ద ధర్నా

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్04 సూర్య న్యూస్** జగ్గయ్యపేట మండలం చిలకల్లు గ్రామంలో కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ 220 %ఖం% మరియు 33/11 %ఖం% సబ్ స్టేషన్లు వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టిన వైఎస్ఆర్ సీపీ నాయకులు మరియు నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పుడున్న అధికార పార్టీ మేము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచం అని ఎన్నికల ముందుల ప్రజలకి తప్పుడు వాగ్దానాలు ఇచ్చి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం నేడు ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో సామాన్యమైన పేద ప్రజల్ని నడ్డి విరుస్తుంది ఈ ట్రూ ఆఫ్ చార్జీలు ప్రభుత్వం తీసుకున్న విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎన్నికల సమయంలో విద్యుత్ చార్జీలను పెంచబోమని హామీని తుంగలోకి తొక్కిన చంద్రబాబు నాయుడు ఈ ఆరు నెలల్లో రూ. 15,485.36 కోట్ల భారం ప్రజలను మోసం చేయటంలో బాబు బ్రాండ్ అంబాసిడర్ నిలిచ్చాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లు SC,ST వారికి అందించిన ఉచిత విద్యుత్ ను ఇప్పుడు పాత బకాయిలుగా చూపిస్తూ బలవంతంగా వసూలు చేస్తుంది ఈ కూటమి ప్రభుత్వం. ఇచ్చిన హామీలను




నిలబెట్టుకోవాలని కోరుతూ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని లేని పక్షాన ప్రజల తరపున ఎంతటి పోరాటంకైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా మహిళ అధ్యక్షురాలు సంపత్ విజిత వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి-చల్లా వైకుంఠరావు, వైస్సార్సీపీ ఎన్టీఆర్ జిల్లాకార్యదర్శిలు-మాతంగి నాగబాబు వేముల మల్లేశ్వరావు మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహరావు, %క్ ఎవశ్రీశ్రీ% అధ్యక్షులు లాహెూరి బద్దు నాయక్ సీనియర్ నాయకులు మండవ శ్రీనివాస్ గౌడ్ కన్నమాల శ్యామ్యూల్ వైస్సార్సీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టె%శీ% మనోహర్ మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్, కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం డైరెక్టర్ నంబూరి రవి అనబత్తుల శ్రీనివాసరావు మోరే దుర్గా ప్రసాద్ గోగుల వినోద్ దొంగల జానకిరామయ్య, ఉపేంద్ర రెడ్డి, మైల రామకృష్ణ, వెంకయ్య స్థానిక నాయకులు సర్పంచ్లు ఎంపీటీసీలు మహిళల సోదరీమణులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# 9 మంది పేకాట రాయులు అరెస్ట్



**మచిలీపట్నం డిసెంబర్ 04సూర్య న్యూస్ :** మచిలీపట్నం నిజాంపేటలో వనవలమ్మ గుడి సమీపంలో జూద శిబిరంపై చిలకలపూడి పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 9 మంది జూదగాళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 90,050నగదు, 7మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆర్ పేట సీఐ ఏసుబాబు చెప్పారు. వారిపై సెక్షన్ 3%ఊ%4 ఆఫ్ ఏపీ గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశామన్నారు.

# ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఏర్పాటు చేయాలి



**కొవ్వూరు డిసెంబర్ 04 సూర్య న్యూస్ :** మహిళల పని చేసే ప్రదేశాలలో ఉమెన్ ప్రొటెక్షన్ సెల్‌లు ఏర్పాటు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు ఈమని మల్లిక కోరారు బుధవారం కొవ్వూరు మున్సిపాలిటీలో మహిళలతో మాట్లాడారు మహిళా ఉద్యోగులు, కార్మికులు పనిచేసే ప్రదేశాలలో మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా రక్షణ, భద్రత కట్టుదిట్టం చేయాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .

# జీతాలు చెల్లించాలని మున్సిపల్ కార్మికుల నిరసన

### సంఘీభావం తెలిపిన వైసీపీ పట్టణ అధ్యక్షులు వట్టెం మనోహర్

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్04 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల జీతాలు చెల్లించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. బుధవారం పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట జరిగిన ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు 5వ వార్డు కౌన్సిలర్ వట్టెం మనోహర్ మున్సిపల్ కార్మికులకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించడం లేదన్నారు. గతంలో మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందని నవంబర్ 30వ తేదీన జరిగిన మున్సిపల్ సమావేశంలో మున్సిపల్ కార్మికుల జీతాల విషయంపై ప్రస్తావించడం జరిగిందన్నారు. డిసెంబర్ 1న కార్మికులకు జీతాలు అందజేస్తామని చెప్పి ఇప్పటి వరకు జీతాలు ఇవ్వకుండా ఉంటే కార్మికుల కడుపు మండదా వారి కుటుంబ పోషణ ఎలా అంటూ ఆయన ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ వారికి సక్రమంగా జీతాలు ఇవ్వాల్సింది పోగా వారిపై ఏంటి ఈ సంత ఏంటి మీ కాకి గోల అంటూ కార్మికులపై అవహేళన గా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. గతంలో వైయస్ఆర్ సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతినెలా 1వ తేదీన మున్సిపల్ కార్మికులకు జీతాలు అందించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని మున్సిపల్ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల జీతాల విషయంలో మొండి వైఖరి అవలంబిస్తే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని అయన తెలియజేశారు.



# రోశయ్యకు ఎమ్మెల్యే తాతయ్య నివాళులు



**జగ్గయ్యపేట డిసెంబర్ 04 సూర్యన్యూస్** హైదరాబాద్ లో మాదాపూర్ హైటెక్స్ లో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 3వ వర్ధంతి కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో కలిసి కార్యక్రమంలో పాల్గొని రోశయ్యకు ఘనంగా నివాళులర్పించారు.

# సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**జగ్గయ్యపేట డిసెంబర్04 సూర్యన్యూస్** జగ్గయ్యపేట పట్టణంలో కోదాడ రోడ్డులోని మార్కెట్ యార్డులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్( తాతయ్య) బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొఠారు సత్యనారాయణ ప్రసాద్, కట్ట వెంకట నరసింహారావు, మైనేని రాధాకృష్ణ, యానాల గోపీచంద్, గట్టిడి దుర్గాప్రసాద్,గుంజ ఏడుకొండలు,కారం శ్రీను, పల్లెబోయిన నాగరాజు మరియు అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### సీఐ నరసింహులును కలిసిన

# రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ సంఘం నాయకులు

**పులివెందుల డిసెంబర్ 04సూర్య న్యూస్** పట్టణంలోని స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్లో బుధవారం ఉదయం బాధ్యతలు చేపట్టిన అర్బన్ సీఐ నరసింహులు ను రెడ్డి కమ్యూనిటీ



డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి ,నూరు భాష కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఓ.రసూల్ RCDS రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. వెంకట సర్వోత్తమ్ రెడ్డి రాయలసీమ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి తదితరులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ నరసింహులును వారు కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# పంట నమోదు పై శిక్షణ కార్యక్రమం

**రాయదుర్గం డిసెంబర్ 04 సూర్య న్యూస్** పంట నమోదు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు బుధవారం రాయదుర్గం మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో ఉన్న ఆర్ బి కే భవనంలో రైతు సేవ కేంద్రం సిబ్బందికి పంట నమోదు కార్యక్రమం పై విక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఏ డి ఏ మాట్లాడుతూ, రవి 2024 సంవత్సరమునకు సంబంధించి పంట సాగు చేసిన ప్రతి ఒక్క రైతుకు పంట నమోదు చేయాలని నిర్దేశిత పరిమితిలో కార్యక్రమాన్ని పూర్తిచేయాలని తప్పులు చేయకుండా సాగుచేసిన పంటనే నమోదు చేయాలని తెలియపరిచారు, డిసెంబర్ 15వ తేదీ కావున రైతు సేవ కేంద్రం సిబ్బంది అందరూ రైతులకు ఈ విషయం గురించి అవగాహన తెలపండి అన్నారు, ఈ పంట నమోదు కార్యక్రమంలో పూర్తి చేసి రైతులకు క్రాప్ జోన్ ధ్రువీకరణ



పత్రం ఇవ్వాలని తెలియజేశారు, అనంతపురం జిల్లాకు రెండు ఇన్సూరెన్స్ కంపెనీలు ఉన్నాయని ప్రధానమంత్రి బీమా యోజన కింద ఫ్యూచర్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వాతావరణ ఆధారిత భీమకైతే ఏఐసి ఆఫ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారి పేరుపై కామన్ సర్వీస్ సెంటర్ నందు పంటల భీమా కొరకు నమోదు చేసుకోవాలని తెలిపారు, 15వ తారీకు చివరికి అనంతపురం జిల్లాలో సాగు చేస్తున్న వేరుశనగ ఎకరాకు 315 మొక్కజొన్న 525 రూపాయలు చివరికి 630 రూపాయలు ఎకరాకి చెప్పిన ప్రీమియం చెల్లించాలి రైతులందరూ సద్వి నియోగపరుచుకోవాలని తెలిపారు.

### డిసెంబరు 7వ తేదీన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని

# విజయవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు డిసెంబరు 04 సూర్య న్యూస్** డిసెంబరు 7వ తేదీన జరిగే మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యా శాఖాధికారులను ఆదేశించారు. బుధవారం మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం ఏర్పాట్లపై ఆర్డీఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఎంఈఓలతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబరు 7వ తేదీన జరిగే మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రాధాన్యత నిస్తోందని, అందువల్ల ప్రభుత్వ ఆదేశాలమేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.. ఈ సందర్భంగా అన్ని పాఠశాలల్లో కార్యక్రమ నిర్వహణకు సంబంధించి 13 కమిటీలను ఏర్పాటు చేశారా? విద్యార్థుల తల్లిదండ్రులను,ప్రజాప్రతినిధులను ఆహ్వానించారా?అన్ని పాఠశాలలకు పిల్లల విద్య పురోగతి కి సంబంధించి ఆన్లైన్ లో చూసుకునేలా రూపొందించిన హోలిస్టిక్ కార్డ్స్, ప్రోగ్రెస్ కార్డ్స్ అందాయా? అన్ని ఏర్పాట్లు చేశారా అని కలెక్టర్ అన్ని మండలాల ఎంఈఓ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రతినిధులు అందరూ ఒకే చోట కార్యక్రమానికి హాజరుకాకుండా ఒక్కొక్కరు ఒక పాఠశాలలో కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలని డిఈఓకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఆహ్లాద కరమైన వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు..అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ డిఈఓ ను ఆదేశించారు.టెలి కాన్ఫరెన్స్ లో డిఈఓ శామ్యూల్ పాల్ పాల్గొన్నారు.



### విడుదలకు ముందు వినూత్న ఆలోచనను

# ఆవిష్కరించిన 'పుష్ప 2' మేకర్స్

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 04సూర్య న్యూస్** గ్రాండ్ సినిమాటిక్ వెంచర్ పుష్ప 2: ది రూల్ విడుదలకు కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉండటంతో ఉత్కంఠ నెలకొంది. పుష్ప: ది రైజ్‌కి సీక్వెల్‌గా వస్తోన్న ఈ చిత్రంలో అల్లు అర్జున్, రష్మిక మందన్న, ఫహద్ ఫాసిల్, మరియు సుకుమార్ తమ పాత్రల్లో తిరిగి వస్తున్నారు. భారీ హైప్ మధ్య, పుష్ప 2 బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టిస్తుందని భావిస్తున్నారు. ఈ సమయంలో మేకర్స్ దృష్టి మరియు వినికిడి లోపం ఉన్న ప్రేక్షకులకు సహాయం చేయడానికి ఒక వినూత్న చొరవను ప్రవేశపెట్టారు. గ్రెటా మరియు మూవీ బఫ్ యాక్సెస్ యాప్‌లు దృష్టి మరియు వినికిడి లోపం ఉన్న వ్యక్తులకు పెద్ద స్క్రీన్‌పై సినిమాని అనుభవించే సామర్థ్యాన్ని అందజేస్తాయని బృందం ప్రకటించింది. ఈ యాప్‌ల ద్వారా ప్రేక్షకులు ఆడియో వివరణలను వినవచ్చు మరియు చర్యను అనుసరించడానికి మూసివేసిన శీర్షికలను వీక్షించవచ్చు. ఈ చొరవకు విస్తృతమైన ప్రశంసలు లభించినప్పటికీ, ఏ థియేటర్లలో ఈ ఫీచర్లను అందిస్తారో ప్రస్తుతం సమాచారం లేదు. సినిమా విడుదలకు ముందే మేకర్స్ మరిన్ని వివరాలను అందజేస్తారని ప్రేక్షకులు ఆశిస్తున్నారు. పుష్ప 2 దేవి శ్రీ ప్రసాద్ సౌండ్‌ట్రాక్‌ను కలిగి ఉంది, థమన్, సామ్ సిఎస్ మరియు అజనీష్ లోక్‌నాథ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌కు సహకరించారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాని నిర్మించింది.



# ఇకపై అలా చేస్తే రేషన్ కార్డు రద్దు

### తర్లుపాడు తహశీల్దార్



**ప్రకాశం డిసెంబర్ 04సూర్య న్యూస్** తర్లుపాడు తహశీల్దార్ యు.విజయ భాస్కర్ రేషన్ కార్డుదారులను తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వం ఉచిత ంగా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అమ్ముకుంటే రేషన్ కార్డు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం కొనడమే కాదు అమ్మడం కూడా తీవ్రమైన నేరమని రేషన్ కార్డ్ దారులను విజయ భాస్కర్ హెచ్చరించారు. పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో అత్యధికంగా రేషన్ దందా జరుగుతుందని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు.

# వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన తోట రామకృష్ణ



**తాళ్ళపూడి డిసెంబర్ 04 సూర్య న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ పార్టీ సమన్వయకర్తగా మాజీ మంత్రి వర్యులు ముద్రగడ పద్మనాభం కుమారుడు ముద్రగడ గిరిబాబుని నియమించిన సందర్భంగా ఈ రోజు తాడేపల్లి లో క్యాంప్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియచేసిన ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ,కాకినాడ జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు,మాజీ మంత్రి వర్యులు కరుమూరి నాగేశ్వరావు,రాష్ట్ర కాపు జేఏసీ మెంబర్%ఊ%వైఎస్ఆర్సీపీ పార్టీ తూర్పు గోదావరి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ మొదలకు వాళ్ళు పాల్గొన్నారు.

### జీతాలు చెల్లించాలని కోరుతూ

# మున్సిపల్ కార్మికుల నిరసన

**జగ్గయ్యపేట డిసెంబర్ 04 సూర్యన్యూస్** పురపాలక సంఘ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల జీతాలు చెల్లించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు నిరసన కార్యక్రమం



చేపట్టారు. బుధవారం పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట జరిగిన ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, 5వ వార్డు కౌన్సిలర్ వట్టెం మనోహర్ మున్సిపల్ కార్మికులకు సంఘీభావం తెలియజేశారు.

# డిసెంబరు 6వ తేది నుండి జనవరి 8వ తేది వరకు రెవెన్యూ సదస్సులు

### భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సుల నిర్వహణ...రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్

**కర్నూలు డిసెంబరు 04 సూర్య న్యూస్** డిసెంబరు 6వ తేది నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించి భూ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.బుధవారం విజయవాడ నుండి రెవెన్యూ సదస్సుల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేలా ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు డిసెంబరు 6వ తేది నుండి జనవరి 8వ తేది రెవెన్యూ సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కూడా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ఈనెల 5వతేదీ లోగా షెడ్యూల్ ఖరారు చేసే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పెద్ద రెవెన్యూ గ్రామాల్లో రోజంతా చిన్న రెవెన్యూ గ్రామాలకు ఒకపూటలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు తగినంత కూర్చోగలిగే సామర్థ్యం ఉన్న సరైన ప్రదేశాలను ఎంపిక చేసుకోవాలని చెప్పారు. భూ సమస్యలకు తాత్కాలికంగా కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఈ సదస్సుల్లో అక్కడికక్కడే పరిష్కారం చెయ్యాల్సిన అంశాలను అక్కడే పరిష్కారం చెయ్యాలని, లేకపోతే ఎస్ఎల్ఎ గడువులోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయి, క్రింది స్థాయి సిబ్బంది



అందరూ ఈ సమావేశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. గ్రామాల్లో గ్రామ సభ నిర్వహణకు ముందు రోజే రెవెన్యూ సదస్సుల గురించి ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని, కరపత్రాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ఇది వరకే షెడ్యూల్ రూపొందించామన్నారు.. ఈ అంశంపై ప్రజా ప్రతినిధులు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎన్జీఓలతో కూడా సమావేశాలు నిర్వహించామన్నారు.. జిల్లాలో 472 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని, అందులో రీసర్వే పూర్తి అయిన 254 గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించామన్నారు.గ్రామ సభల ద్వారా 18వేల దరఖాస్తులు వచ్చాయన్నారు..రెవెన్యూ



సదస్సులను విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా అధికారులతో టీములు ఏర్పాటు చేశామన్నారు..తహశీల్దార్ తో ఒక టీమ్, డిప్యూటీ తహశీల్దార్ తో ఒక టీమ్ గ్రామాలకు వెళ్ళేలా షెడ్యూల్ రూపొందించామని కలెక్టర్ తెలిపారు.. ఒక టీమ్ పూర్తిగా ఫీల్డ్ లో ఉంటే ఇంకొక టీమ్ ఆఫీస్ లో ఉండేలా షెడ్యూల్ రూపొందించామన్నారు. మండలానికి ఒక జిల్లా అధికారికి నోడల్ అధికారిని నియమించడం జరిగిందని కలెక్టర్ మంత్రికి వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 05 డిసెంబర్, 2024

# వర్షపు నీటి ప్రవాహంలో చిక్కుకున్న గొర్రెలు

### ప్రాణాలను కాపాడిన గోరంట్ల పోలీసులు

**గోరంట్ల డిసెంబర్ 04 సూర్య న్యూస్** మండలంలో కురిసిన వర్షానికి పెద్ద ఎత్తున చిత్రావతి నది వర్షపు నీటితో పరవళ్ళు తొక్కుతూ ప్రవహించింది. ఆ సమీప ప్రాంతంలో



గల మండలం లోని ఖాజాపురం వద్ద గల చిత్రావతి నదిలో గొర్రెలు కాపారులు తమ గొర్రెలను నది దాటించేందుకు గొర్రెల కాపరి ప్రయత్నించి అందులో తన 100 గొర్రెలలో 40 నది దాటగా మిగిలిన 60 గొర్రెలు నది మధ్యలో వున్న బండ పై నిలిచిపోయాయి, దీంతో ఆందోళన చెందిన గొర్రెలు కాపాడి వెంటనే అతను డయల్ 100 కు ఫోన్ చేయగా వెంటనే గోరంట్ల అప్ గ్రేడ్ , సీఐ శేఖర్, ఎస్సైలు బాబు, శ్రీనివాసులు మరియు సిబ్బంది వేణుగోపాల్ రెడ్డి, రమేష్,వెంకటేష్,నరసింహ లు తోపాటు గ్రామ ప్రజలతో కలిసి 60 గొర్రెలను చిత్రావతి నది మధ్యలో ఉన్న మూగజీవాల గొర్రెలను కాపాడి బయటకి తీసుకువచ్చారు. డయల్ 100 కాల్ తో వెంటనే స్పందించిన పోలీసులను జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ అభినందించారు, గొర్రెల కాపరి తోపాటు ప్రజలు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కొవ్వూరులో మాజీ సీఎం రోశయ్య వర్ధంతి వేడుకలు



**కొవ్వూరు డిసెంబర్ 04 సూర్య న్యూస్ :** సాధారణ స్థాయి నుంచి రాష్ట్ర గవర్నర్ స్థాయికి ఎదిగిన మహోన్నతుడు కొణిజేటి రోశయ్య అని , ఆయన జీవితం అందరికి ఆదర్శప్రాయమని కొవ్వూరు ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మట్టే ప్రసాద్ అన్నారు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో కొణిజేటి రోశయ్య 3వ వర్ధంతిని బుధవారం నిర్వహించారు ఆర్యవైశ్య సంఘ సభ్యులు రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు కొవ్వూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు .

# రోశయ్యకు జనసేన నివాళులు

**జగ్గయ్యపేట డిసెంబర్04 సూర్యన్యూస్** పట్టణ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు,కర్ణాటక మాజీ గవర్నర్ కొణిజేటి




రోశయ్యవర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు.స్థానిక బస్ స్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొణిజేటి రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు, మైనారిటీ నాయకులు షేక్ సత్తార్, మార్కెట్ యార్డు చైర్మన్ మానేపల్లి బ్రహ్మం,ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు కొత్త పురుషోత్తం, చిన్ని దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ రంజిత్ భాషను కలిసిన

# వైకుంఠం శివప్రసాద్, జ్యోతి దంపతులు

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 04 సూర్య న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు బుధవారం జిల్లా కలెక్టర్ రంజిత్ భాషను జిల్లా తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



వైకుంఠం శివప్రసాద్ మరియు చదవ మహిళా నాయకురాలు జ్యోతి దంప తులు మర్యాదపూర్వకంగా కలెక్టర్ ను కలిసి శాలువాపూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కూటమి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆలూరు నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు జిల్లా కలెక్టర్ తమ వంతుగా కృషి చేయాలని వారు సూచించారు అలాగే నియోజకవర్గ ప్రజలు సంక్షేమం అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పసివేదలలో వీధి కుక్కల స్వైర విహారం



**కొవ్వూరు డిసెంబర్ 04 సూర్య న్యూస్ :** మండలం లో ఉన్న పసివేదల గ్రామంలో వీధి కుక్కలు విచ్చలవిడిగా పెరిగిపోవడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు ప్రతి వీధిలో కుక్కలు బెడద అధికముగా వుందని అనేక మార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినాపంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఈ వీధి కుక్కల వలన ఎటువంటి ప్రమాదాలు జరగకముందే కుక్కలను అదుపు చేయడంలో పంచాయతీ అధికారులు బాధ్యత తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వేదవతి రిజర్వాయర్‌ను వెంటనే పూర్తి చేయాలి

### గౌస్ దేశయ్ సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి

**ఆలూరుడిసెంబర్ 04 సూర్య న్యూస్ :** పట్టణంలోని స్థానిక కామ్రేడ్ జ్యోతిబసు భవనంలో కామ్రేడ్ సీతారామ్ ఏచూరి ప్రాంగణం లో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కేపీ నారాయణ



స్వామి పార్టీ జండా ఆవిష్కరించి అనంతరం కేపీ నారాయణ స్వామి, రత్నమ్మ అధ్యక్షతన సిపిఎం పార్టీ 3 వ ప్రాంతీయ కమిటీ మహాసభలు జరిగాయి. ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు హనుమంతు పాల్గొన్నరు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశయ్ మాట్లాడుతూ కార్యకర్తల సమావేశం లో సిపిఎం పార్టీ ఉద్యోగ, కార్మిక, మహిళా,రైతు, ప్రజల పక్షాన నిరంతరం రాజీలేని పోరాటం చేసిదన్నారు. కార్యకర్తల పై కేసులు పెట్టిన బేధారకుండా నియోజకవర్గం అభివృద్ధి కోసం వేదావతి రిజర్వాయర్ సాధన కోసం, రైతుల, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అనేకరకాలుగా ఆందోళనలు, పోరాటాలు చేసింది, చేస్తూనే ఉంది అన్నారు.గత మహాసభల్లో చేసుకున్న తీర్మానాలు అమలు చేస్తూ వాటి సాధన కోసం మండల కమిటీ కృషి చేసిందన్నారు. ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే, వలసలు నివారించాలంటే అది కేవలం వేదావతి రిజర్వాయర్ తోనే సాధ్యం అన్నారు. కాబట్టి పాలకులు ఇప్పటికైనా ఈ ప్రాంతం వైపు దృష్టి పెట్టి వేదావతి నిర్మాణాన్ని పూర్తి చేసి వలసలు నివారించాలన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

### దివ్యాంగులకు జాతీయ దినోత్సవం సందర్భంగా కార్యక్రమం నిర్వహించిన

# ప్రజాప్రతినిధులు ఎంఈఓ

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్04 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు గ్రామంలోని ఎంపీపీ స్కూల్ నందు చింతల బడి లో జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు నిర్వహించిన ఎంఈఓ రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెనుగంచిప్రోలు మండల జడ్పిటిసి సభ్యురాలు పూట్ల నాగమణి పెనుగంచిప్రోలు మండల ఎంపీపీ మరియు రాష్ట్ర ఎంపీపీల సంఘం అధ్యక్షులు మార్క్ పూడి గాంధీ.ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ దివ్యాంగులను ఆదుకోటానికి ఎంతోమంది మహానుభావులు ముందుకు వస్తున్నారు దానిలో భాగంగా బుధవారం మన పెనుగంచిప్రోలు మండలంలో జడ్పిటిసి సభ్యురాలు పూట్ల నాగమణి మరియు పెనుగంచిప్రోలు మండల ఎంపీపీ



మర్కపూడి గాంధీ ముందుకు వచ్చి దివ్యాంగులకు జడ్పిటిసి సభ్యురాలు ఆధ్వర్యంలో భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినారు.అనంతరం పెనుగంచిప్రోలు మండలం ఎంపీపీ మర్కపూడి గాంధీ స్పాన్సర్ గిట్లు సహకారాలు అందించారు అనంతరం దివ్యాంగులు లకు. ప్రైస్ గిఫ్ట్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పెనుగంచిప్రోలు మండల తాసిల్దార్ శాంతి లక్ష్మి మరియు పెనుగంచిప్రోలు ఎంపీడీవో.జీ.శ్రీను. మరియు ఆర్ డి ఓ ఈవో వెంకట సుబ్బారావు ఎండిఓ ఆఫీస్ ఏవో సిద్ధార్థ రెడ్డి కెవిఆర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం జలజ. మండల సమైక్య అధ్యక్షురాలు కర్ల కోటేశ్వరి మరియు ఉపాధ్యాయులు జోనల్లగడ్డ గోపాలరావు మరియు స్కూల్ హెచ్ఎం ఉపాధ్యాయులు దివ్యాంగుల విద్యార్థుల పిల్ల ల తల్లిదండ్రులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### చిలకలడోణ సిసి రోడ్డు కాంట్రాక్ట్ యాజమాన్యంపై

# చర్య తీసుకుంటాం

### డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హెచ్ డి.ఈరన్న

**మంత్రాలయం డిసెంబర్ 04 సూర్య న్యూస్** మండలం పరిధిలో ని చిలకలడోణ గ్రామంలో ఫిట్నెస్ అధికారులు పర్యటించి సిసి రోడ్లను పరిశీలించారు. సీసీ రోడ్



కాంట్రాక్ట్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ గుండు పోగుల రంగన్న అలియాస్ నేపాల్ మాదిగ మాట్లాడుతూ సిసి రోడ్ కాంట్రాక్ట్ యాజమాన్యంపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అధికారులు చర్యలు తీసుకొని ఖచ్చితంగా మీకు తెలియజేస్తామని అన్నారు.తూతూ మంత్రంగా వేసిన సీసీ రోడ్డు ను పరిశీలనకు వచ్చిన అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని వారి యొక్క లైసెన్స్ రద్దుపరిచి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. మరియు ఇదే విధంగా కొనసాగితే రాబోయే రోజుల్లో ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని వారు తెలియజేశారు.

### కాలేజీ ఎగ్గొట్టే విద్యార్థులపై....

# జిల్లా శక్తి టీమ్ కఠిన చర్యలు

**మచిలీపట్నం డిసెంబర్ 04 సూర్య న్యూస్ :** ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత విద్య అభ్యసించి జీవితంలో స్థిరపడాలని లక్ష్యంగా పెట్టుకుని కాలేజీకి పంపిస్తుంటే, కొంతమంది



విద్యార్థులు మాత్రం ఆ విశ్వాసాన్ని వమ్ము చేస్తున్నారు. కాలేజీకి హాజరు కావాల్సిన సమయాల్లో బస్టాండ్ల వద్ద, బడ్డీ షాపుల వద్ద లేదా పిట్టగోడలపై టైం పాస్ చేస్తూ కనిపిస్తున్నారు. ఈ సమస్యపై కృష్ణాజిల్లా శక్తి టీమ్ సభ్యులు తమ విధుల్లో భాగంగా ఈరోజు మచిలీపట్నం బస్టాండ్ వద్ద గస్తీ నిర్వహిస్తున్న సమయంలో కొంతమంది విద్యార్థులు కాలేజీని ఎగ్గొట్టి బస్టాండ్ వెనుక భాగంలో పిట్టగోడలపై కూర్చొని సమయాన్ని వృథా చేస్తూ కనిపించారు.శక్తి టీమ్ సభ్యులు అక్కడికి చేరుకుని, వారిని వీడియో తీస్తున్న సమయంలో, వారు తమ మొహం చాటేసుకుంటూ భయంతో పరుగులు తీసి కాలేజీకి వెళ్లారు.తల్లిదండ్రులకు కృష్ణా జిల్లా శక్తి టీమ్ విజ్ఞప్తి ఏమనగా మీ పిల్లలు నిజంగా కాలేజీకి వెళ్తున్నారో లేదో, సమయానికి తరగతులు హాజరవుతున్నారో తెలుసుకునే బాధ్యత తీసుకోవాలి.

### నిబంధనలను గాలికి వదిలేస్తున్న

# అధికార యంత్రాంగం

**మచిలీపట్నం డిసెంబర్ 04 సూర్య న్యూస్ :** ప్రభుత్వం మద్యం షాపులు నివాస గృహాల మధ్య దేవాలయాలు చర్చిలకు అతి సమీపంలో ఉండకూడదని ఆదేశాలు ఉన్నప్పటికీ



అధికార యంత్రాంగం నిబంధన లను గాలికి వదిలేస్తున్నారని ఆరోపణలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి.ఎక్కడ చూసినా మద్యం షాపులు నివాస గృహాల మధ్య ఏర్పాటు చేస్తున్నారని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడమే కాకుండా నిరసన తెలియజేయడం కూడా జరిగింది. కొంతమంది ఏకంగా ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే మీకోసం లో జిల్లా కలెక్టర్ కు నివాస గృహాల మధ్య మద్యం షాపులు ఏర్పాటు చేస్తున్నారని దీనివలన ఆయా ప్రాంతాలను ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని తొలగించే చర్య తీసుకోవాలని కోరడం జరిగింది.కానీ ప్రజల ఇన్నపాలను పట్టించు కునేవారే కరువయ్యారు.ఆఖరికి మద్యం షాపుల నిర్వాకులదే పై చెయ్యి గా మిగిలింది. కొన్ని ప్రాంతాలలో నివాస గృహాల మధ్యనే మద్యం షాపులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుండగా ఆయా ప్రాంతాలలో రహదారులపై ప్రజల రాకపోకలకు యంత్రాయంగా మారినట్లు పలువురు తెలుపుతున్నారు.సాయంత్రం అయితే ఆయా ప్రాంతాలలో మందుబాబుల వీరంగాలు చూడవలసి వస్తుందని అటువైపు మహిళలు వెళ్లాలంటేనే భయపడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని పలువురు తెలుపుతున్నారు. ఉదాహరణకు పెడన బంటుమిల్లి రోడ్డు సమీపంలో చర్చికి అతి సమీపంలో మద్యం షాప్ ఏర్పాటు చేయడమే నిదర్శనం ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ఇన్నపాలపై చర్య తీసుకోవడంతో పాటు ప్రజలకు ఆటంగా మారిన ప్రాంతాలలో ఉన్న మద్యం షాపులను ఎత్తివేయాలని ప్రజలు కోరుతున్నారు.

### గజ్జహల్లి - సిరుగుప్ప రోడ్డుకు

# నిధులు మంజూరు

**హొళగుంద డిసెంబర్ 04 సూర్య న్యూస్:** మండలంలోని గజ్జహల్లి గ్రామ బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రామలింగ రాష్ట్ర ప్రభుత్వము రహదారులు మరియు భవనముల శాఖ అధికారులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గజ్జహల్లి సిరుగుప్ప రహదారికి



ప్రభుత్వం నిధులను విడుదల చేస్తూ ఆదేశాలు జారీ చేసిందని బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రామలింగ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం బిజెపి జిల్లా ఈసారి మోర్చా ప్రధాన కార్యదర్శి రామలింగ మాట్లాడుతూ గతంలో అక్టోబర్ 16 ,2024 నందు ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సుమారు 62 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసిందని సహాయ కార్య నిర్వాహక ఇంజనీరు సాయి సురేష్ తనకు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విధంగా ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు నిధులను మంజూరు చేసి రహదారులకు మోక్షం అందించటం ఎంతో హర్షించదగ్గ విషయమని, అలాగే ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు వెంటనే రోడ్డుపరులకు శ్రీకరం చుట్టడం కూడాఎంతో సంతోషించేదగ్గ విషయమని అన్నారు.

# శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ని దర్శించిన ఆర్డీఓ శ్రీనివాస్

**గుంతకల్లు డిసెంబర్ 04 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ఆర్డీవో ఏ బి వి ఎస్ బి శ్రీనివాస్ ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆలయాలను సందర్శించి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారిని దర్శించింది ప్రత్యేక పూజలు అర్చకులు రాకేష్ స్వామి చెన్న కేశవ స్వామి నిర్వహించి. స్వామివారి వస్త్రం తీర్థ ప్రసాదాలు స్థల చరిత్ర బుక్కులు ,శాలువాతో వారిని సన్మానించిన ఆలయ వ్యవస్థాపకులు తలారి పరశురాముడు అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారిని దర్శించడం నా భాగ్యంగా భావిస్తున్నాను రాతి దేవస్థానంలో





శిలా మండపాలు విగ్రహాలు ఉపాలయాలు చూస్తూ ఉంటే హంపిలోని శిల్ప కలలు వలే కనిపిస్తూ ఉంది జరగబోయే రోజుల్లో మహా క్షేత్రం అవుతుందనిచాలా అద్భుతమైన టువంటి దేవస్థానం ఎంతో ప్రశాంతత మనశ్శాంతిగా ఉంటుందని ఇంతటి పుణ్యాన్ని భక్తులకు ప్రజలకు అందించిన పరుశురామ్ దంపతుల జన్మ ధన్యం నిర్మాణంలోని అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతోమంది భక్తులకు ప్రతి నిత్యం ఉచిత భోజనం అందిస్తున్నారు. అని ఇది మహత్తర కార్యక్రమం అని ఇంతటి సేవ చేసిన పరశు రామ్ ని మనస్ఫూర్తిగా అభినందిస్తూ ఇకనుండి తప్పకుండా లక్ష్మీనారాయణ స్వామివారి దర్శనం కుటుంబ సమేతంగా వస్తూ ఉంటానని తెలియజేశారు. అనంతరం పరశురాముడు మాట్లాడుతూ చాలా సంతోషంగా ఉందని ఈ ఆలయం ఎంతో ఎంతో ప్రాముఖ్యమైనదని ఆలయ నిర్మాణంలోనే ఎన్నో పూజలు ప్రత్యేకంగా జరగాయని విన్నాను తెలపడం చాలా సంతోషంగా ఉందని అన్నారు అలాగే ఈనెల 16 నుండి జనవరి 14 వరకు ధనుర్మాసం ప్రత్యేక పూజలు జనవరి 10వ తారీఖున ముక్కోటి వైకుంఠ ఏకాదశి జరిగే కార్యక్రమాలను ఆర్డిఓ కి తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో నూతన ఆలయ కమిటీ అధ్యక్షులు శంకర్, కార్యదర్శి మురారి, ట్రెజరర్ సుదర్శన్, చిట్టిబాబు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగినది.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్




**జగ్గయ్యపేట డిసెంబర్ 04 సూర్యన్యూస్** పట్టణంలోని మున్సిపల్ సెంటర్లో బుధవారం స్థానిక పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఎస్సై రాజు, ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ తనిఖీ నిర్వ హించారు. నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు.ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించి, ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలని, నెంబర్ ప్లేట్ లేని వెహికల్స్ సీజ్ చేస్తామని వాహన దారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నాగేశ్వరావు,హెడ్ కానిస్టేబుల్ ఏడుకొండలు, సుబ్బారెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది వెంకటేశ్వరరావు,నాగేంద్ర నాగరాజు పాల్గొన్నారు.

### మోటార్ సైకిల్ అదుపుతప్పి క్రింద పడడంతో

# వ్యక్తికి తీవ్ర గాయాలు



ప్రమాదంలో గాయపడిన ధనపాల్

**రుద్రవరం డిసెంబర్ 04 సూర్య న్యూస్** మండలంలోని ముత్తలూరు మెట్ట సమీపంలో మోటార్ సైకిల్ అదుపుతప్పి కింద పడిన సంఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం గ్రామస్తులు వివరాల మేరకు తమిళనాడుకు చెందిన ధనపాల్ అనే వ్యక్తి ముత్తలూరు సమీపంలో వరి కోత మిషన్ కు డ్రైవర్ గా పనిచేస్తున్నాడు అన్నారు. ఈ క్రమంలో ఆ వ్యక్తి మోటార్ సైకిల్ పై రైతుల పొలం దగ్గరికి వెళ్తుండగా మార్గమధ్యలో మోటర్ సైకిల్ అతుపుతప్పి కింద పడటంతో అతనికి గాయాలు అయ్యాయన్నారు. ఇది గమనించిన రైతులు అతన్ని 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు.

### కడప జిల్లాలో 829 మంది టీచర్ల కు ఇవ్వనున్న

# షోకాజ్ నోటీసులు

### తెదేపా ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి చొరవతో రద్దు

**పులివెందుల డిసెంబర్ 04 సూర్య న్యూస్:** ఆపార్ నమోదులో నిర్లక్ష్యంగా వున్నారని కడప జిల్లాలో 829 మంది ప్రధానోపాధ్యాయులకు కడప జిల్లా డీఈవో ఇవ్వదలచుకున్న



షోకాజ్ నోటీసులను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చొరవతో ఆపివేయడం జరిగింది .విషయం తెలిసిన వెంటనే తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి విద్యాశాఖా మంత్రి శ్రీ నారా లోకేష్ దృష్టికి విషయాన్నితీసుకుపోగా నోటీసులు ఇవ్వడానికి లేదని మంత్రి ఖరాఖండిగా చెప్పడం జరిగింది .ఆయన సూచనల మేరకు కమిషనర్ విజయరామరాజు ఎమ్మెల్సీ మాట్లాడ్డ గా కడప కు వెళ్లి డీఈఓ తో చర్చించి నోటీసులు ఇవ్వవద్దని ,ఏదయినా ఉంటే నమోదులో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి డీఈఓ నీ కోరగా మంత్రి సూచనల మేరకు నోటీసులు ఇవ్వడం ఆపివేయాలని చెప్పగా వాటిని రద్దు చేస్తున్నట్లు డిఇఓ తెలిపారు . ఉపాధ్యాయులు ఎవరూ ఆందోళన చెందవద్దని ,విద్యాశాఖ అధికారులకు సహకరించాలని రామగోపాల రెడ్డి ఉపాధ్యాయులను కోరారు.

### మాజీ సి యం ను కలిసిన పురం

# మునిసిపల్ చైర్మన్ బలరాం రెడ్డి

**హిందూపురం డిసెంబర్ 04సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం హిందూపురం



మున్సిపల్ చైర్మన్ బలరాం రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ వైయస్సార్సీపీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి ని కలిసి బలరాం రెడ్డి పూల బొకే అందించారు. ఇటీవల హిందూపురం మున్సిపల్ పురపాలక సంఘం చైర్మన్ గా బాధితుల స్వీకరించిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో కలిశారు, ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ హిందూపురం పురపాలక సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ,అదేవిధంగా పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ బలరాం రెడ్డికి సూచించారు.

### శ్రీశైలానికి పాదయాత్రగా...

# తరలిన శివ స్వాములు

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 04 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం నుండి సుమారు 16 సంవత్సరాల నుండి కార్తీక మాసంలో ప్రతి ఏటా మాదిరిగా ఈసారి కూడా స్థానిక





శివ భక్తులు శ్రీశైలానికి శివ భక్తులంతా పాద యాత్రగా బుధవారం తరలి వెళ్లారు. ఈ సం దర్భంగా శివ స్వాములు గురుస్వామి, మల్లి స్వామి, కిష్టప్ప గురుస్వామి, లక్ష్మీనారాయణ స్వామి, తదితరులు ముందుగా జలకంఠేశ్వర స్వామీ ఆల యం లో స్వామివారికి ప్రత్యేక పూజలు పడి పూజ, తదితర పూజలు నిర్వహించి అక్కడి నుండి పాదయాత్రగా శ్రీశైలానికి బయలుదేరారు. పాదయాత్రలో పాల్గొన్న శివ భక్తులు స్వామివారిని దర్శించి తిరిగి ఆయురారోగ్యాలతో తమ తమ గ్రామాలకు చేరాలని శివ స్వాముల కుటుంబీకులు స్వామివారికి వేడుకొన్నారు.ఈ కార్యక్రమంలో శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి సాగు రైతులకు అధిక సాంద్రత ఎంతో మేలు

### - రిలయన్స్ ఫౌండేషన్ డిస్టిక్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సర్వేశ్ రెడ్డి

**హొళగుంద డిసెంబర్ 04 సూర్య న్యూస్:** పత్తి సాగులో అధిక సాంద్రత వల్ల రైతులకు ఎంతో మేలు చేకూరుస్తోందని ఆర్డిప్ సంస్థ ఆధ్వర్యంలో రిలయన్స్ ఫౌండేషన్ డిపిఓ సర్వేశ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఆదోని డివిజన్ లోని ధనాపురం గ్రామంలో రైతులతో కలిసి రైతు క్షేత్ర దినోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామ రైతులతోపాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులకు సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిలయన్స్ ఫౌండేషన్ ఆర్డిప్ ఆధ్వర్యంలో 8 మండలాల్లోని 58 గ్రామాల్లో దాదాపు 100 ఎకరాల్లో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగును ఎలా చేయాలో రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నామన్నారు. అధిక సాంద్రత పద్ధతిలో ప్రతిసాగు వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటు వంట దిగుబడి కూడా అధికంగా ఉంటుందని రైతులకు సూచించారు. అంతేకాకుండా అధిక సాంద్రత పద్ధతుల ద్వారా రైతుల ఆదాయం గణనీయంగా జరుగుతుందని పేర్కొన్నారు రైతులకు అవసరమైన విత్తనాలను సమయానికి అందుబాటులో ఉంచాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్థిక సంస్థ ప్రతినిధిలో భాస్కర్ ప్రతాప్ రిలయన్స్ ఫౌండేషన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు ఆఫ్రిన్ ఎంఐఎస్ పవన్ ఇతర అధికారులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.






# రైల్వే స్టేషన్లో ఎన్నికల సందడి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో డిసెంబర్ 04 సూర్య న్యూస్** కొత్తగూడెం రైల్వే స్టేషన్ లో గుర్తింపు సంఘం ఎన్నికల సందడి నెలకొంది. రైల్వే గుర్తింపు సంఘం ఎన్నికల పోలింగ్





ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభమైంది. కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ నందు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల సరళి ని పరిశీలించుటకు భద్రాచలం రోడ్ రైల్వే ఏరియా అధికారి రామ్ భజన్ మీనా ను ఎన్నికల అధికారిగా నియమించారు.ఈ ఎన్నికల్లో ఐదు కార్మిక సంఘాలు పోటీ పడుతుండగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ మధ్యనే ప్రధానమైన పోటీ నెలకొంది. ఈ గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయడంకా మోగిస్తామని ఎస్సిఆర్ఎంయు ధీమా వ్యక్తం చేస్తుంది. కొత్తగూడెం రైల్వే స్టేషన్ నందు ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో 828 మంది ఓటర్లు ఉన్నారు. వారంతా గురు, శుక్రవారాలు సైతం తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు పోలింగ్ సమయం ముగిసేసరికి 351 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో రైల్వే స్టేషన్ వద్ద రైల్వే పోలీసులతో పాటు స్థానిక సివిల్ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. 4,5 తేదీలలో అందుబాటులో లేని రన్నింగ్ స్టాప్ (లోకో పైలట్, గార్డ్)లకు 6వ తేదీన ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటును కల్పించారు.

### శివాజీ అనే వ్యక్తి పుట్టుకతోనే అంధుడు

# తనకు సహాయం

### విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు

**తూర్పుగోదావరి /గోకవరం డిశంబర్ 04సూర్య న్యూస్:** గోకవరం గ్రామానికి చెందిన చంద్రు శివాజీ అనే వ్యక్తి పుట్టుక తోనే అంధుడు తనకు సహాయం చేయాలనీ,



విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామ సేన అధ్యక్షులు కంబాల శ్రీనివా సరావు వద్దకు రాగా ఆయన పరిస్థితి చూసి కంబాల శ్రీనివాస రావు చలించిపోయారు. తక్షణమే స్పందించిన ఆయన అతని కుటుంబ పోషణ కోసం ప్రతి నెల 3 వేల రూపాయలు నగదు అందచేస్తునని తెలిపారు. సుమారు ఏడాది నుంచి చంద్రు శివాజీ కి కంబాల శ్రీనివాసరావు ప్రతి నెల మూడు వేలు రూపాయలు అందిస్తున్నారు. డిశంబర్ నెలకు సంబంధించిన నగదును స్థానిక సీఎండీ కే ఎస్ పీవీ లే అవుట్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా చంద్రు శివాజీ మాట్లాడుతూ తన కుటుంబ పోషణ కోసం ప్రతి నెల కంబాల శ్రీనివాసరావు మూడు వేల నగదు అందజేస్తున్నారని, ఆయన అందించే సాయం తనకి ఎంతగానో మేలు చేస్తుందన్నారు. పేదలు ఎవరైనా కష్టాల్లో ఉండి ఆయన వద్దకు సహాయం కోసం వస్తే సాయం చేసే తిరికి పంపిస్తున్నారన్నారని, కంబాల శ్రీనివాసరావు ముందు ముందు ఇంకా ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథ రావు శర్మ, కట్టా కళ్యాణ్. తదితరులు పాల్గొన్నారు.

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని

# ఆకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో డిసెంబర్ 04 సూర్య న్యూస్** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి కొత్తగూడెం వారి అధ్వర్యంలో నిర్వహించబడుతున్న సుజాతనగర్ వరి ధాన్యం



కొనుగోలు కేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖి చేసినారు. ఈ సందర్భంగా ధాన్యంకొనుగోలు కేంద్రం లో ధాన్యం ను ఆరబెట్టుకున్న రైతులతో మాట్లాడతూ ధాన్యం బాగఆరబెట్టుకుని తెమ శాతం 17 లొపు వచ్చిన తర్వాతనే తూర్పాల పట్టాలని రైతులకి తగు సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మి మద్దతు ధరను పొందాలని, తప్పని సరిగా నిబంధనల ప్రకార%శీ% ధాన్యం యొక్క తేమ శాతం 17%లో ఉండే లాగ రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే రైతులు చేపలు పెంచాలి అని మునగ సాగు పై ప్రత్యేక దృష్టి సారించాలని, మునగ సాగు కొరకు రైతులు ముందుకు రావాలని కొరినారు, వరి ధాన్యం బోనస్ పై ఎటువంటి అపోహలు వద్దని బోనస్ రైతుల ఖాతలో జమచేస్తూమాని తెలియజేసారు, సొసైటీ సిబ్బంది రైతులకి ఇబ్బందిలేకుండ ధాన్యం కొనుగోలు నిర్వహించాలని, ఎప్పటి లారిలను అప్పుడె ఆన్ లైన్ చేసి రైతుల ఖాతలో వెంటనే డబ్బులు జమ ఆయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారిచేసినారు. ఈ కార్యక్రమాల్లో డి ఎస్ సీ ఒ రుక్మిణిదేవి, డి ఎం సివిల్ సప్లై , యాస్ త్రీనాధ్ బాబు, మండల వ్యవసాయ అధికరి జి నర్మద, తాసిల్దార్ శిరీష, ఎంపీడీవో, బి భారతి, డీ టీ ఉమామాహేశ్వర రావు, సినయర్ అసిస్టెంట్ తోలెం బాబు, మానిటరింగ్ అధికారి జయశ్రీ సుజాతనగర్ ఎస్సై మాలోతు రామాదేవి, వ్యవసాయ విస్తరణ అధీకారులు శరత్,నరసింహ, ప్రనుష, సొసైటీ సీఈవో, సారయ్య, సొసైటీ ఇంచార్జి సైదులు,శివ రైతులు నల్లగోపు పుల్లయ్య, కటికనేని సూధాకర్ రావు, వడుగు శ్రీను, భూక్య రమేష్, లావుడ్య దేవిసింగ్, షేక్ బాడె బాబు, తదితర రైతులు పాల్గొన్నారు.

### ఎల్లార్తి గ్రామంలో దర్గా కాలనీ వాసుల కోసం

# తాగునీటి పైపులైను ఏర్పాటు


**హొళగుంద డిసెంబర్0 4 సూర్య న్యూస్:** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో దర్గా కాలనీ ప్రజలకు తాగునీటి కష్టాలను తీర్చుడం కోసం బుధవారం తాగునీటి పైపులైన్లను సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేయడం జరిగిందని యువ నేత ఎస్కే గిరి తెలిపారు. ఈ సంద ర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ దర్గా కాలనీ ప్రజలకు ఎంతో కాలంగా తాగునీటి ఇబ్బంది తలెత్తుతుం డటంతో, వాటిని పరిష్కరిం చటం కోసం సర్పంచ్ కురువ చాముండేశ్వరి నేతృత్వంలో తాగునీటి పైపులైన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎవరు ప్రజలు ఇబ్బంది పడకుండా చూసే బాధ్యత సర్పంచుగా తమకు ఉందని, ఏదైనా సమస్య ఉంటే ఉత్తమ దృష్టికి తీసుకోవచ్చు వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని వారు సూచించారు.



### తాసిల్దార్ మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను

# నోటీసు బోర్డులో ప్రదర్శించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో డిసెంబర్ 04 సూర్య న్యూస్** డిసెంబర్ 5 సాయంత్రంలోగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను జిల్లాలోని అన్ని తాసిల్దార్ మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీస్ బోర్డ్ లో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తాసిల్దారులను ఆదేశించారు.బుధవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక మరియు సమగ్ర ఇంటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియపై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు,జిల్లా అధికారులు తాసిల్దారులు, ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రూరల్ గ్రామాలలో డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా అండ్ రిపేర్ ప్రక్రియ పూర్తి అయిన మండలాలు ఇంకా పూర్తి కానీ మండలాలకు సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. పాల్వంచలో డేటా ఎంట్రీ పూర్తి అయిన వెంటనే ములకలపల్లి డేటా ఎంట్రీ ప్రక్రియ కు సహాయం అందించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు.అనంతరం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని




అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులను నిర్దేశిత ఫార్మేట్ ద్వారా పూర్తి చేయాలని, దరఖాస్తు తో పాటు దరఖాస్తుదారులు ఫోటో మరియు ప్రస్తుతం నివాసముంటున్న గృహం యొక్క ఫోటో పొందుపరచాలన్నారు. డిసెంబర్ 5 సాయంత్రంలోగా నిర్దేశిత ఏ బి సి లబ్ధిదారుల జాబితాను జిల్లాలోని అన్ని తాసిల్దార్ మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీస్ కోర్టులో ప్రదర్శించాలని తాసిల్దారులను ఆదేశించారు. ప్రదర్శించిన జాబితాలో అభ్యంతరాలు స్వీకరించటం కోసం గ్రామసభలు నిర్వహించాలని, గ్రామ సభలు వీలైతే గ్రామపంచాయతీ కార్యాలయం పరిధిలో లేదా గ్రామాల్లోని నిరుపేద అవసాల వద్ద నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలో ఎక్కడ నిర్వహించేది తాసిల్దార్ మరియు గ్రామపంచాయతీ కార్యాలయాలు నోటీస్ బోర్డ్ లో ప్రజలకు విధంగా ప్రదర్శించాలన్నారు. గ్రామ సభలలో వచ్చిన అభ్యంతరాలపై సత్వరమే విచారణ చేపట్టి తగిన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.జిల్లాలోఅందుబాటులో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

సూర్య

గురువారం 05 డిసెంబర్, 2024

## ఆదర్శవంతంతమైన పాలన కోసం

# ఎమ్మెల్యే ప్రత్తిపాటి కృషి

**చెత్తసేకరణలోనూ కొత్త తరహా దోపిడీ**

**ఖర్చు మున్సిపాలిటీది.. ఆదాయం ఆ అధికారిది**

**చిలకలూరిపేట డిసెంబర్ 04సూర్య న్యూస్ :** పారదర్శక పాలన అందిస్తూ, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రయత్నిస్తుంటే,




చిలకలూరిపేట మున్సిపాలిటీలో ఏళ్ల తరబడి పాతుకు పోయిన ఓ అధికారి నిర్వాకం ప్రజలను విస్తుపోయేలా చేస్తుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో చెత్త పన్ను విధానం ప్రవేశపెట్టారు. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే ఈ పన్నును తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు చెత్తపన్ను నుంచి విముక్తి కూడా కలిగించారు. చిలకలూరిపేట మున్సిపాలిటీలోని పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న ఓ అధికారికి మాత్రం ఇదే ఆదాయ వనరు.ఈ అధికారికి మాత్రం వ్యాపార, వాణిజ్య సంస్థల వారి నుంచి యద్దేచ్ఛగా యూజర్ చార్జీలు వసూలు చేయిస్తున్నాడు. మున్సిపాలిటీ నిర్ధేశించిన దాని కన్నా మూడింటలు వసూలు చేస్తూ , జేబుల్లో వేసుకుంటున్నాడు.గత కొద్ది సంవత్సరాల నుంచి నిరాటంకంగా కొనసాగుతున్న ఈ వ్యవహారంలో లక్షలాది రూపాయాల ప్రజాధనం మున్సిపాలిటీకి జమకాకుండా జేబుల్లో వెళుతోంది. కమీషనర్లుగా వస్తోన్న వారికి మున్సిపాలిటీపై పట్టులేకపోవడం చాలాకాలంగా ఈ ఉద్యోగి ఇదే పోస్టుల్లో తిష్టేయడంతో పాలన గాడి తప్పింది. చిలకలూరిపేట పట్టణ పరిధిలో పెద్దఎత్తున వ్యాపార సముదాయాలున్నాయి. పెరుగుతున్న జనభా అవసరాలకు తగ్గట్లు ఆసుపత్రుల, టిఫిన్ బండ్లు, టీ దుకాణాలు , కొబ్బరి బొండాల దుకాణాలు, కొత్తవి వెలుస్తున్నాయి. వీటి నుంచి ప్రతి రోజూ వెలువడే వ్యర్దాల ద్వారా మున్సిపాలిటీకి ఆదాయంగా రావాల్సి ఉండగా అడ్డదారిలో వసూలు చ్హేరీ ఈ అధికారి చక్రం తిప్పుతున్నాడు.పట్టణంలోని ప్రధాన వాణిజ్య కూడలికి బాధ్యుడుగా ఉన్న సదరు అధికారి నిర్వాకాలపై గతంలో సప్పెండ్ అయినా తిరిగి ఇదే కార్యాలయంలో, ఇదే పోస్టులో కొనసాగటం ఇతని పలుకుబడికి నిదర్శనంగా చెప్పవచ్చు.

**ఇతని దారి అడ్డదారే...** చిలకలూరిపేట మున్సిపల్ శానిటరీ విభాగంలో ముఖ్య అధికారి దారి రహదారి మాత్రం కాదు... అడ్డదారే. ఇతను ఎదగటానికి అడ్డదారేనే ఎంచుకున్నాడు. మున్సిపాలిటీ పరిధిలో 1970 వాణిజ్య సముదాయాలు ఉన్నాయి. వీటిని నుంచి మున్సిపాలిటీ నిర్ధేశించిన యూజర్ చార్జీలు వసూలు చేయాల్సి ఉంటుంది.పట్టణంలో ఉన్న రెస్టారెంట్లు,కళ్యాణమండపాలు,హెూటళ్ల, టీ దుకాణాలు, కొబ్బరి బొండాల దుకాణాల నుంచి ప్రతి రోజూ వ్యర్థాలు వస్తుంటాయి. వాటిని ప్రతి రోజు మున్సిపల్ ట్రాక్టర్ ద్వారా మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది తొలగిస్తుంటారు. ఇందుకు గాను ప్రతి రోజు యూజర్ చార్జీల కింద కొంత మొత్తంలో చెల్లించాల్సి ఉంటుంది.ఇలా వచ్చిన నగదును ఆ అధికారి తన జేబుల్లో వేసుకుంటున్నట్లు సమాచారం. మున్సిపాలిటీ సిబ్బంది, ట్రాక్టర్లు వినియోగించి ఖర్చు భరాయించి వాణిజ్య సముదాయాల చెత్తను సేకరిస్తే వచ్చే ఆదాయం మాత్రం ఆ అధికారి జేబుల్లోకి వెళ్లడం విశేషం.ఇది కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నా అడిగే నాధుడు లేకపోవడం, రాజకీయ పరమైన కారణాలతో ఆ అధికారి ఆడిందే ఆట, పాడిందే పాటలా కొనసాగుతుంది. గతంలో రూ. లక్షన్నర నుండి రెండు లక్షలు.. మున్సిపాలిటీకి జమ అయ్యేవి. 2019-2023... వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో.. కమర్షియల్ యూజర్ చార్జీలు సుమారు రూ. 4 లక్షలు , ఇళ్ల నుంచి చెత్త పన్ను రూనేనా సుమారు రూ. 16 లక్షలు వసూలయ్యేది. కూటమి ప్రభుత్వం ఇంటి నుంచి సేకరించే చెత్తపన్నును తొలగించింది. అక్కడి నుంచి ఇళ్లకు వసూలు చేసే చెత్త పన్ను తొలగించటంతో కేవలం వాణిజ్య చెత్త పన్నులను కేవలం రూ. 50వేలు మాత్రమే మున్సిపాలిటీకి జమ అయ్యేవి. గతంలోనే సుమారు రెండు రూ. లక్షలు వసూలు చేసే వాణిజ్య చెత్త పన్ను వసూలు కేవలం రూ. 50వేలకు ఎందుకు దిగజారిందో లోగుట్టు పెరుమాళ్లకే ఎరుక. ఇది ఒక ఎత్తు అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుటి నుంచి ఒకవైపు వాణిజ్య చెత్తపన్నలు వసూలు చేస్తూ కూడా ఇంత వరకు మున్సిపాలిటీకి జయచేయకపోవడం అవినీతికి పరాకాష్టగా చెప్పవచ్చు.

**ఆసుపత్రి వ్యర్థాలసేకరణ నిషేదం అయినా అధికారి కక్కుర్తి....** ఆసుపత్రుల్లో వినియోగించిన సిరంజిలను, ఇతర వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయడం ప్రాణాంతకం.వాటిని తీసుకెళ్లేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనం ద్వారా బయో మెడికల్ వ్యర్థ ట్రీట్మెంట్ ప్లాంట్కు ఇవ్వాలి. కొందరు వైద్యులు కక్కుర్తి పడి ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్వాహకులకు వ్యర్థాలు ఇవ్వడం లేదు.ఈ అధికారితో మాట్లాడుకొని బేరం కుదుర్చుకొని రోడ్లపై, చెత్త కుండీల్లో పడేస్తున్నారు.పట్టణంలోని ప్రయివేట్ ఆసుపత్రులు, వాటికి అనుసంధానమైన ల్యాబరేటరీలు, మెడికల్ షాపుల నుండి రోజుకు కొన్ని వేలల్లో బయోవ్యర్థాలు పోగవుతూ ఉంటాయి. అలా పోగైన బయోవ్యర్థాలను సాధారణ వ్యర్థాలను తొలగించే పురపాలక వాహనాలలో కాకుండా ఒక ప్రత్యేక వాహనం ద్వారా జనావాసాలు లేని ఒక సురక్షితమైన ప్రాంతానికి తరలించి అక్కడ కాల్చివేయాల్సి ఉంది. పట్టణంలో అలాంటి పరిస్థితులు కనబడటం లేదు. ఆసుపత్రులు నుంచి విడుదలయ్యే సూదులు, సిరంజిలు, గాయాలకు కట్లు కట్టిన దూది, కట్టు గుడ్డ, బ్యాండేజ్ క్లాత్స్, బ్లడ్ బాగ్స్, సెలైన్ బాటిళ్లు, ఐవి సెట్లు, గ్లౌజులు, లాబరేటరీలు నుంచి విడుదలయ్యే రక్తం తీయుటకు వినియోగించిన సూదులు, దూది, డిస్పోజల్ టెస్ట్ ట్యూబ్లు, మెడికల్ షాపుల నుంచి విడుదలయ్యే ఎక్స్పైరీ డేట్ అయిపోయిన మందులు మొదలైన వాటిని యద్దేచ్ఛగా తెల్లవారు జామున ఎవరూ చూడకుండా మున్సిపల్ పారిశుధ్య కార్మికులచేత ట్రాక్టర్లతో డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. చెత్త ఎత్తే సమయంలో వాటి బారిన పడి మున్సిపల్ కార్మికులు అనారోగ్యాల పాలయ్యే ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడుతున్నది. హెచ్ఐవి రోగులకు వినియోగించే సూదులు, బయోవ్యర్థాలు సైతం అందులో ఉండడం వలన పొరపాటున కార్మికులకు ఆ సూదులు గుచ్చుకుంటే వారి జీవితాలు తారుమారయ్యే ప్రమాదం లేకపోలేదు.ఇలా పలు ఆసుపత్రుల ద్వారా సదరు అధికారి లక్షలాది రూపాయాలు అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు సమాచారం. తాజాగా మంగళవారం ఇదే విషయంపై మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు శానిటరీ సిబ్బంది, మేస్త్రులతో సమావేశం ఏర్పాటు చేసి అక్రమంగా యూజర్ చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే ఈ హెచ్చరికలకు ఆ అధికారి ఎలా స్పందిస్తాదో చూడాలి మరి..

## పాలేటి గంగమ్మతల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**పులివెందుల/లింగాల డిసెంబర్ 04 సూర్య న్యూస్:** మండలం లో కోమాన్నుతల గ్రామములో ఆలేటి గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. గ్రామస్తుల ఆరాధ్య దైవమైన గంగమ్మ దేవత ఆలయాన్ని సుమారు రూ 15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ కందుల మండల సమన్వయకర్త కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి తనను ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దైవ కార్యక్రమాలకు తన వంతు సహాయం అందిస్తూ ఉంటానన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని...

# సద్వినియోగం చేసుకోండి

## : ఏడిఈ రవికాంత్ చౌదరి

**రుద్రవరం డిసెంబర్ 04 సూర్య న్యూస్** నియోజకవర్గంలోని ప్రతి విద్యుత్ వినియోగదారుడు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆళ్లగడ్డ ట్రాన్స్ కో ఏడిఈ రవికాంత్ చౌదరి అన్నారు.బుధవారం రుద్రవరం లోని విద్యుత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోటి ఇళ్లకు ఉచిత కరెంటు అందించే ఉద్దేశంతో ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ఈ స్కీమ్ ను ప్రారంభించిందన్నారు. సొంత ఇల్లు కలిగిన ప్రతి విద్యుత్ వినియోగదారుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటి పైకప్పులపై సౌర పలకాలను ఏర్పాటు చేసుకొని విద్యుత్ ను ఆదా చేసుకోవాలన్నారు. సౌర విద్యుత్ వాడడం వల్ల 300 యూనిట్ల వరకు విద్యుత్ ఛార్జీలు మినహాయింపు ఉంటుందన్నారు. ఈ పథకం 2023-24 సంవత్సరం నుండి 2026-2027 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే పీఎం సూర్య ఘర్ యోజన స్కీం అఫీషియల్ వెబ్సైట్లో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే ఇల్లు దరఖాస్తుదారుని పేరు మీద ఉండాలని, విద్యుత్



కనెక్షన్ దరఖాస్తు దారుని పేరు మీదనే ఉండాలన్నారు. ఈ స్కీములో భాగంగా ద్వారా ఇంటిపై ఏర్పాటు చేసుకునే సోలార్ సిస్టం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో మొదటి 300 యూనిట్లు లబ్ధిదారులు ఉచితంగా వాడుకోవచ్చని మిగిలిన 600 యూనిట్ లను నెట్ మీటరింగ్ ద్వారా అమ్ముకోవచ్చన్నారు. మూడు కిలో వాట్ల సౌర విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయడానికి 1.45 లక్షలు ఖర్చు అవుతుందని 78 వేల రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. ఒక కిలో వాట్ నుండి 10 కిలో వాట్ల వరకు సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం మాత్రం మూడు కిలో వాట్లకు మించి చేసుకున్న సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసుకున్న గరిష్టంగా 78,000 మాత్రమే సబ్సిడీ వినియోగదారునికి చెల్లించడం జరుగుతుందన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని సిరివెళ్ల మండలం గోవింద పల్లె గ్రామాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం సూర్య ఘర్ యోజన పథకం కింద ఎంపిక చేసిందన్నారు. సొంత గృహం కలిగిన ప్రతి విద్యుత్ వినియోగదారుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. దరఖాస్తు ఫీజు ఉచితమని పూర్తి వివరాల కోసం దగ్గరలో ఉన్న విద్యుత్ కార్యాలయ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా శిక్షకుడు నాగరాజు మృతి

**హిందూపురం డిసెంబర్ 04సూర్య న్యూస్** స్థానిక పట్టణములోని శ్రీకంఠాపురానికి చెందిన ప్రముఖ ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సీనియర్ యోగా శిక్షకుడు నాగరాజు (53)



మంగళవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు.బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థలో కొన్ని సంవత్సరాలు యువాచార్యగా పనిచేసి రవిశంకర్ గురూజీ కి సేవలు అందించారు. తర్వాత హిందూపురంలో సీనియర్ యోగ శిక్షకుడిగా 15 సంవత్సరాలుగా పనిచేసి అందులో వందలాది మందికి యోగా అంశాలు నేర్పించారు.ఆరు నెలల క్రితం గుండెకు సంబంధించిన చికిత్స చేయించుకొని ఆరోగ్యంగానే ఉన్నారు. మంగళవారం రాత్రి పరిస్థితి విషమించి మరణించారు. ఇతనికి భార్య.ఒక కుమారుడు. ఒక కూతురు ఉన్నారు. ఇతని మృతి పట్ల సంస్థ యోగా సీనియర్ శిక్షకులు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసులు, వెంకటస్వామి, సత్యనారాయణ, గంగిరెడ్డి,దాదా పీర్, రియాజ్. సభ్యులు సంతాపం ప్రకటించారు.

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**ప్రకాశం డిసెంబర్ 04సూర్య న్యూస్** బేస్తవారిపేటలోని యశ్వంత్ జూనియర్ కళాశాల, ఆల్ఫా, మరియు బాలుర హైస్కూల్స్లో మంగళవారం సీఐ మల్లికార్జున, ఎస్సై



రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఇక విద్యార్థినీలకు బాల్య వివాహాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనే అంశాలపై వివరించి అప్రమత్తం చేశారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా బాగా చదువుకోవాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. మీ తల్లిదండ్రులకు మేము ఇచ్చిన సూచనలు,సలహాలు వివరించి వారు సైబర్ నేరాల బారిన పడకుండా చూడాలని సీఐ మల్లికార్జున, ఎస్సై రవీంద్రారెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, హెడ్ మాష్టర్స్, ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ చెంగయ్య పై దాడి చేసిన

# భజరంగదళ్ కార్య కర్తలను కఠినంగా శిక్షించాలి

**హిందూపురం డిసెంబర్ 04 సూర్య న్యూస్** స్థానిక బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి లొ నిరసన కార్యక్రమాన్ని



ఉద్దేశించి బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ %వాఎ% యూనివర్శిటీ విధులులో ఉన్న దళిత వర్గానికి చెందిన ప్రొఫెసర్ చెంగయ్య ని మతబోధనలు చేస్తున్నారనే నెపంతో ఉద్దేశపూర్వకంగా , కక్షపూరితంగా విచక్షణా రహితంగా ప్రొఫెసర్ ఛాంబరలోకి ప్రవేశించి ప్రొఫెసర్ చంగయ్య పై దాడి చేసి , ఆఫీసులో ఉన్న ఫోటో ఫ్రేములను ద్వంసంచేసి దారుణంగా కొట్టడం జరిగింది అనంతరం కారులో ప్రయాణిస్తున్న సమయంలో దారిలో అడ్డగించి కారుని ధ్వంసం చేయడం జరిగింది గాయపరచాలనే ఉద్దేశంతో పెద్ద పెద్ద రాళ్ళతో హత్యాప్రయత్నం జరపడం జరిగింది . ఈచర్యను బహు జన సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. జిల్లా కోశాధికారి హరికుమార్ మాట్లాడుతూ దళిత బహుజనులు ఉన్నత స్థాయిలో ఉండడం ఏమాత్రం ఓర్వలేని అగ్రకుల మనువాదులు ఒక పథకం ప్రకారం ఇలాంటి దాడులు, దౌర్జన్యాలు, అసత్య ప్రచారాలు చేస్తుంటారన్నారు. హిందూపురం నియోజకవర్గం కన్వీనర్ చౌళూరు రామాంజనేయులు మాట్లాడుతూ ఇలాంటి వాటిని బహుజన సమాజం తిప్పి కొట్టాలని మతం పేరుతో కులం పేరుతో అనాదిగా నష్టపోతున్నది దళిత లేనన్నారు. బిఎస్పి సీనియర్ నాయకులు న్యాయవాది సత్యానందమూర్తి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మనుధర్మాన్ని అవలంబిస్తూ కిందివర్గాలని టార్గెట్ చేస్తూ దళితులు ఎంతటి ఉన్నత స్థితిలో ఉన్న దళితులను అవమాన పరుస్తుంటారని వీటిని తిప్పికొట్టాల్సినదిగా బహుజన సమాజానికి పిలుపునిచ్చారు హెచ్చరిం చారు.ప్రొఫెసర్ చంగయ్య పై జరిగిన దాడిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి దాడి జరిపిన మతోన్మాద దుండగులు ను అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు సుబ్బరాయప్ప, కొండప్ప, నారాయణప్ప, మౌలాలి, రామంజి, గోపాల్, వెంకటేష్, నరసింహప్ప, తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ లో మైనార్టీ హిందువుల పైన దాడులు మరియు మానవ హక్కుల ఉల్లంఘన

## గౌరవనీయులైన భారత రాష్ట్రపతికి జిల్లా కలెక్టర్ వారి ద్వారా సమర్పించుకొను విన్నపములు

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 04 సూర్య న్యూస్:** గడచిన నాలుగు నెలలుగా బంగ్లాదేశ్ లో జరుగుతున్న ఆకృత్యాలు జగద్విదితమే. ఆ దేశ అంతర్గత రాజకీయ పరిణామాలు ఆ దేశ ప్రభుత్వానికి మరియు ప్రజలకు సంబంధించిన అంశం అయినప్పటికీ ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా మన దేశం పైన, మన దేశ ప్రజల మనోభావాల పైన తీవ్ర ప్రభావం చూపుతోంది. దేశ విభజన అనంతరం పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్ కు స్వాతంత్ర్యం కావాలని జరిగిన యుద్ధంలో సహకరించిన భారత దేశంపైన, పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులతో చేతులు కలిపి నేడు విద్యార్థుల రిజర్వేషన్లు అంటూ కృత్రిమ ఉద్యమాలు లేవనెత్తి, దాని మాటున ఆ దేశ ప్రజస్వామ్యాన్ని ఖూనీ చేసి, ఆ దేశ నిర్మాణంలో సహకరించిన హిందువులను మరియు ఇతర మైనార్టీలను ఊచ కోత కోస్తున్నారు. దేవాలయాలను ధ్వంసం చేస్తున్నారు. వారి నివాస గృహాలను కూల్చేస్తున్నారు. మహిళలు అత్యాచారానికి గురి అవుతున్నారు. అనేక మంది పిల్లలు అనాథలు అయ్యారు. ఇండ్లల్లోకి చొరబడి ఆస్తులు దోచుకుంటున్నారు. ఈ దుష్పరిణామాలన్నీ మన దేశ ప్రజల మనసుకు గాయాలు చేస్తున్నాయి.మన దేశం నుండి విడిపోయినప్పుడు చేసుకున్న ఒప్పందాలను నమ్మి అక్కడ మైనార్టీలుగా నివసిస్తున్న హిందువుల పైన జరుగుతున్న దారుణాలు కళ్ల ముందు కనబడుతున్నా. కేవలం సంతుష్టీకరణ రాజకీయాల కోసం ఇజ్రాయిల్- పాలస్తీనా మధ్య జరుగుతున్న దాడులలో ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతుగా శాంతి ప్రవచనాలు వల్లె వేసే రాజకీయ పక్షాలు, లెఫ్ట్ వాదులు, మానవహక్కుల సంఘాలు ఒక్క మాట మాట్లాడకుండా ఉండడం శోచనీయం. బంగ్లాదేశ్





పరిణామాలు మానసికంగా మన దేశ ప్రజల పైన ప్రభావం చూపుతుంది అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. అక్కడ జరుగుతున్న అరాచకాల వలన నరకం అనుభవిస్తున్న ప్రజలకు బాసటగా నిలవాల్సిన అవసరం ఉంది. హిందువులు వసుదైక కుటుంబం అనే భావనతో జీవిస్తున్నాం కాబట్టి మన దేశంలో మైనార్టీల జనాభా పెరిగింది. చాందసవాద ఉగ్రవాదం ప్రోత్సహించినందున హిందువులు మరియు ఇతర మైనార్టీల సంఖ్య ఆదేశంలో నామమాత్రంగా మిగిలింది. ఇప్పుడు బంగ్లాదేశ్ లోను అదే పరిస్థితికి ప్రేరేపించే పనిలో పాకిస్థాన్ ఉన్నది.ప్రస్తుతం బంగ్లాదేశ్ లో జరుగుతున్న పరిణామాలు మన దేశానికి సంబంధం లేదని అనుకోడానికి అవకాశం లేదు. రాజకీయ, మత లబ్ది కోసం కొన్ని పక్షాల ప్రోత్సాహంతో అవే పోకడలు మన దేశంలోకి చొరబడే ప్రయత్నం చేసి మన దేశ ఆచార, సంప్రదాయాలు, శాంతి భద్రతలను చెడగొట్టే అవకాశం ఉంది. ముఖ్యంగా అత్యధిక సముద్ర తీరప్రాంతం ఉన్న మన రాష్ట్రంలోకి ఆ పోకడలు ప్రవేశించే అవకాశం లేకపోలేదు. కావున బంగ్లాదేశ్ లో నివసిస్తున్న హిందువులు మరియు ఇతర మైనార్టీలకు మనం బాసటగా నిలిచి మానవత్వం కాపాడుకోవలసి ఉంది. ఆ దుష్ఫలితాల ప్రభావం మన దేశం పైన పడకుండా చూసుకోవాలి. ప్రస్తుత బంగ్లాదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని మరియు ఈ పరిస్థితులకు సహకరిస్తున్న పాకిస్థాన్ ను అంతర్జాతీయ సమాజంలో ఏకాకిని చేసి ఆంక్షలు విధించాలి. లేకుంటే ప్రపంచలోని సమస్త మానవాళికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంది.గౌరవనీయులైన తమరు బంగ్లాదేశ్ లోని మైనారిటీ హిందువుల ఆస్తులకు ప్రాణాలకు రక్షణ కలిగేలా, పూజ్య ఇస్కాన ధర్మాచార్యులను వెంటనే జైలు నుండి విడిపించేలా మరియు అక్కడి హిందువుల ఇతర మైనారిటీల మానవ హక్కులను మత విశ్వాసాలను కాపాడేలా, అక్కడి మైనార్టీ హిందువుల ధన, మాన, ప్రాణాలను కాపాడే విదంగా అంతర్జాతీయ సమాజం ద్వారా బంగ్లాదేశ్ పైన తగు ఒత్తిడి తీసుకురావాలని తమను కోరి ప్రార్థించుచున్నాము.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కి...

## ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు విజ్ఞప్తి

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్04 సూర్య న్యూస్** మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామానికి చెందిన రైతుల సమస్యలపై మైలవరం శాసనసభ్యులు



వసంత వెంకట కృష్ణప్రసాదు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి లక్ష్మీశ కి విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు బుధవారం ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా రైతులకు సంబంధించిన సమస్యలతోపాటు వాటి వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పలు బహిరంగ ప్రయోజనాల గురించి కలెక్టర్ కి సమగ్రంగా వివరించారు. వారి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ అన్నదాతల సమస్యలను ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులతో పాటు గుంటుపల్లి గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

## ఆరవ తేదీ నుండి రెవెన్యూ గ్రామ సభలు ఎమ్మార్వో



**కొడవలూరు డిసెంబర్0 4 సూర్య న్యూస్** కొడవలూరు మండలంలో ని రెవెన్యూ గ్రామాల్లో ఈ నెల ఆరవ తేదీ నుండి వచ్చే నెల 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల రెవెన్యూ అధికారిని స్ఫూర్తి రెడ్డి బుధవారం చెప్పారు. రెవెన్యూ పరంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటం కోసం గ్రామ సభలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామ సభలో రైతులకు సంబంధించిన సమస్యలను అర్జీల రూపంలో సమర్పిస్తే సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఘనంగా ఘంటసాల జయంతి వేడుకలు

**హిందూపురం డిసెంబర్ 04 సూర్య న్యూస్** స్థానిక ఆర్. వి. మీలోడియస్ ఆధ్వర్యములో 101జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన



కార్యక్రమం లో వక్తలు ప్రసంగించారు. మహనీయుడు మహానుభావుడు ఘంటసాల ఆయన పాడిన పాటలు ఆచంద్ర తారర్కణం ల ప్రజల హృదయాలలో ప్రతిద్వ నిస్తుందని పేర్కొన్నారు. పశుపక్షాదుల నుండి పసిపాపల వరకు సమ్మోహితలను చేసే శక్తి సంగీతానికి ఉందన్నారు. ఓంకార నినాదం తొ పాటలమ్మ బడిలో సప్త స్వరాల సరగాల సు రాగాలను పాడి శ్రోతులను మురిపించి మైమరపించారని అన్నారు. సంగీత కళాకారులు ఘంటసాల స్వరములో జలువారిన పాటలు పాడి వినిపించారు. ఆయన లేకున్నా ఆయన ప్రజల నాలుకలలో జీవించాడని వివరించారు. ఈ కార్యక్రమంలొటీడీపీ నాయకులు డి. ఈ. రమేష్ కుమార్ యస్. వి. మీలోడియస్ సబ్బరాజు వసంత తేజస్విని సిరికల్చర్ రిటైర్డ్ ఆఫీసర్ శంకరప్ప ఎ. నాగరాజు శివ అభినవ ఎన్టీఆర్ ప్రసాద్ గణేష్ రామ్మూర్తి రామకృష్ణ, వెంకటేష్, చలపతి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన పరికరాలు

## అందుబాటులో ఉండేలా చూడాలి

**- జనసేన తెర్నేకల్ వెంకప్ప**

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 04 సూర్య న్యూస్:** కర్నూలు జిల్లాలో అత్యంత వెనుకబడి ఉన్న ఆలూరు నియోజకవర్గం లో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన వైద్య



పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆంధ్రప్ర ˇదేశ్ మెడికల్ సర్వీసెస్ %ు% ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్ రావు ను విజయ వాడ లో కలిసి వినవించి నట్లు ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప బుధవారం తెలిపారు. ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో నూతన భవనం నిర్మించి 6 నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఆరంభానికి నోచుకోవడం లేదన్నారు. దీంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే గ్రామ స్థాయిలో అన్ని రకాల మిషనరీలు అందుబాటులో ఉండేలా చూడాలని కోరినట్లు తెలిపారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

### శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో

## హనుమత్ వ్రతం ఏర్పాట్లు

**గుంతకల్లు డిసెంబర్ 04 సూర్య న్యూస్ :** కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమత్ వ్రతం ఏర్పాట్లు ఈనెల 12 మరియు 13 వ తేదీన అత్యంత



వైభవంగా జరుగును. ప్రత్యేక పూజలకు విచ్చేయు దీక్షాపరులకు ఇతర భక్తులకు ఎటువంటి అసౌకర్యములు జరగకుండా సకల సదుపాయలు ఏర్పాట్లు చేయుటకు రామదూత నిలయం నందు రెవిన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం నందు ఆలయ కార్యనిర్వహణాధికారి మరియు ఆలయ చైర్మన్ ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ అధికారి బాధ్యతతో విధులు నిర్వహించాలని , స్వామి వారిపై భక్తి, విశ్వాసము, సేవా దృక్పథంతో పనిచేయాలని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాణాధికారి , ఆలయ చైర్మన్ వారు, ప్రధాన అర్చకులు, వేద పండితులు, సహాయ కార్యనిర్వాహణాధికారి, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారు,డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ వారు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రూరల్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రూరల్, హెల్త్, ఫైర్, ఆర్డబ్ల్యూఎస్ , మున్సిపల్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొనడం జరిగినది.

# విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు.. రాచమల్లు

**ప్రొద్దుటూరు డిసెంబర్ 04 సూర్య న్యూస్** స్థానిక మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి బుధవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల్లోనే ఏ ప్రభుత్వం చేయని తప్పులు చేసిందన్నారు. విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో విద్యా విధానానికి స్వర్ణ యుగమని, కానీ కూటమి ప్రభుత్వంలో విద్యా విధానానికి చీకటి రోజులని విమర్శించారు. వైసీపీ పాలనలో ప్రవేశ పెట్టిన అమ్మబడి పథకం పేద విద్యార్థులకు వరమని, వారి తల్లులకు జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలు ఇచ్చారని అన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పేరుతో 15నేలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు చేతులేత్తేశారని, ఆయనకు తల్లికి వందనం ఇచ్చే ఉద్దేశం లేదు కాబట్టే, డేటా పేరుతో పథకం అమలుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో నాడు-నేడు చాలా గొప్ప పథకమని, ఆ పథకం



ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వున్న ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులతో అభివృద్ధి చచేశారని ఈ పథకం రాష్ట్ర, భారత దేశం ట ఎల్లలు దాటి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు ఆంధ్రప్రదేశ్ విద్యా విధానాన్ని ప్రశంసించాయని వివరించారు. కానీ ఇప్పుడు నాడు-నేడు అనే స్కీమ్ తొలగించారని అన్నారు. 8, 9,10 తరగతిలో పిల్లలకు ట్యాబులు వైసీపీ పాలనలో ఇచ్చారని, జగన్మోహన్ రెడ్డి ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెడితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఇంగ్లీష్ మీడియం రద్దు చేయడం జరిగిందన్నారు. టోఫెల్, సెంట్రల్ సిలబస్ వంటి విధానాలు కూడా అటకెక్కించారని దుయ్యబట్టారు. చివరకు మధ్యాహ్న భోజన పథకం మెనూలో ఆకుకూర పప్పు లేదని, గుడ్డు సరిగ్గా ఉడకడం లేదని, దీంతో పాటు చిక్కీ, రాగిజావకు కూడా అటకెక్కించారని వివరించారు. పెండింగ్ లో వున్న ఫీజు రీఎంబర్స్ మెంట్ కూడా అందించడం లేదని విమర్శించారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం పంథా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, గరిశపాటి లక్ష్మిదేవి, భూమి రెడ్డి వంశీధర్ రెడ్డి, నాయకులు పోసా భాస్కర్,సత్యం,గంజికుంట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం



**పులివెందుల/లింగాల డిసెంబర్ 04 సూర్య న్యూస్:** మండలం లో పట్నూతల గ్రామానికి చెందిన గొడ్డుమర్రి శ్రీనివాసులు తమ తల్లి ప్రథమ వర్ధంతి సందర్భంగా బుధవారం ఇప్పట్ల గ్రామ సమీపాన వున్న లీలావతి చారీ ట్రాస్టబుల్ లో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ తమ తల్లి ప్రథమ వర్ధంతి రోజు అన్నదానం చేయడం అలాగే తమ చేతుల మీదుగా వడ్డియడం చాలా సంతోషకరమని శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా

## ముందస్తు చర్యలు

**జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహణ:జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్**



**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 04 సూర్య న్యూస్:** ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధుల పట్ల జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహణ ఎన్నికల పోలింగ్కు సంబంధించి ఏర్పాటుచేసిన బందోబస్తు గురించి, తీసుకున్నటువంటి భద్రతా చర్యల గురించి అధికారులతో సమీక్ష అధికారులతో కలిసి పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకున్న ఏర్పాట్ల పరిశీలించారు.

### ఎన్నో ఏళ్ల కలగా మిగిలిన హొళగుంద - ఆదోని

## రహదారి నిర్మాణ పనులను చేపట్టండి

**- మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్**

**హొళగుంద డిసెంబర్ 04 సూర్య న్యూస్:** ఎన్నో సంవత్సరాలుగా హొలగుంద మండల ప్రజలు ఎదురుచూస్తున్న హొళగుంద - ఆదోని ప్రధాన రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని



మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రాజా పంపన గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఆదోని డివిజన్ ఆర్ అండ్ బి శాఖ అధికారులకు వినతిపత్రం అందించి రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ముఖ్యమంత్రి ప్రజా ఫిర్యాదుల కేంద్రం అమరావతి కి రహదారిపై ముందుగానే ఫిర్యాదు చేసామని, ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంబంధిత శాఖ సిబ్బంది ఈనెల చివర్లో పనులు ప్రారంభిస్తామని ఫిర్యాదుకు స్పందించి ఫోన్ లైన్ లో తెలిపారన్న విషయం కూడా పేర్కొన్నారు. అంతేకాకుండా వెంటనే పనులు ప్రారంభించేలా సంబంధిత అధికారులు గుచ్చేదారుడు కి సూచించాలనే, రహదారుల నిర్మాణ పనులు జాప్యంపై గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు పడుతున్న కష్టాలు విపరీతమని ప్రజలు పడుతున్న కష్టాలను సైతం అధికారులు దృష్టిలో ఉంచుకొని వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

### బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న

## దాడులను తీవ్రంగా ఖండించాలి

**- మండల విశ్వహిందూ పరిషత్ డిమాండ్**

**హొళగుంద డిసెంబర్ 4 సూర్య న్యూస్:** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించాలని మండల విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు బుధవారం





స్థానిక డిప్యూటీ తహసిల్దారు నిజాముద్దీన్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్లో కొంతకాలంగా భారతదేశానికి వ్యతిరేకంగా అక్కడ కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఎప్పుడైతే బంగ్లాదేశ్ మాజీ ప్రధాని భారత దేశానికి రాజకీయ శరణార్థిక వచ్చారో అప్పటినుండి భారతదేశంపై వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్నారు. అంతేకాకుండా ఆమెకు భారతి శరణార్థిగా ప్రకటించటం, ఆమెను తమకు అప్పగించాలని బంగ్లా కోరటం, అక్కడి కొన్ని వర్గాలను రెచ్చగొట్టటమేనని, అలాగే ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు బాంగ్లాదేశ్ ఎప్పుడు భారతదేశాన్ని ఉసిగొలుపుతుందని అలాంటి బాంగ్లాదేశ్ ను అది చేసే భారత వ్యతిరేక విధానాలను ఖండించాలని, అలాగే బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు ఆగటం లేదని ఇక్కడి హిందూ మత గురువు అయిన చిన్మయ ప్రభువును విద్రోహం కేసు కింద బంగ్లాదేశ్ అరెస్టు చేయటం తదితర అంశాలపై ప్రభుత్వం ఇప్పటికైనా తీవ్రంగా ఖండించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు ప్రసాద్, డాక్టర్ బిశ్వాస్, తిక్క స్వామి, మునానుగుంది బెణకప్ప, మల్లి, పులి మల్లయ్య ,నరేష్, పెద్దహేట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో నిలుపుతా..!

### ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో పల్లె ప్రగతి సాధిద్దాం

### మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి

**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 04 సూర్య న్యూస్:** మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో నిలుపుతానని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి అన్నారు.



బుధవారం పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి ఆధ్వర్యంలో చిట్టిచర్ల పంచాయతీ గ్రామ సచివాలయం నందు పార్టీ కార్యకర్తలతో సమాలోచన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ మురళి మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో నిలిపేలా పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. టిడిపిలో సభ్యత్వం నమోదు చేసుకున్న ప్రతి కార్యకర్తకు, పార్టీ కొండంత అండగా నిలుస్తుందన్నారు. ప్రమాద భీమా, మరణించిన కార్యకర్త కుటుంబానికి ఐదు లక్షల రూపాయలను బీమా సౌకర్యాన్ని కల్పిస్తుండడంతో సభ్యత్వ నమోదు కు ప్రజాదరణ లభిస్తున్నదన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో చిన్నగొట్టిగల్లు మండలంలో మారుమూల ప్రాంతాలైన పల్లెలు కూడా ప్రగతివైపు పయనించేలా అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ పటిష్టంగా ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాల న్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంక్షేమవారదులుగా కార్యకర్తలు పనిచేసి పార్టీ ప్రతిష్టను పెంచాలన్నారు. ఏనుగులు నష్టం చేసిన పంటలకు, ప్రభుత్వం అందించే నష్టపరిహారానికి ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆయన సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ నాగ చెంగమ నాయుడు ఈఓపిఆర్డి సోమశేఖర్ రెడ్డి, మండల ఆర్ ఐ జానకిరామయ్య, వీఆర్వో మారుతి రావు, పంచాయతీ కార్యదర్శులు రామ్ మోహన్, నాయకులు మాజీ సర్పంచ్ సహదేవరెడ్డి, చంద్రారెడ్డి, నారాయణరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అపర చాణక్యుడు కొనిజేటి రోశయ్య

**మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు**

**కర్నూలు డిసెంబర్ 04సూర్య న్యూస్** అపర చాణక్యుడు కొనిజేటి రోశయ్య గారని మాజీ ఎమ్మెల్సీ, మాజీ డిసిసి అధ్యక్షులు యం సుధాకర్ బాబు గారు అభిప్రాయపడ్డారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మాజీ ముఖ్యమంత్రి వర్యులు మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య గారి మూడవ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ రోశయ్య గారు 1933 జూలై 4న జన్మించారని అంచెలంచెలుగా ఎదిగి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా, రాష్ట్ర మంత్రిగా, కాంగ్రెస్ ప్రభుత్వాలలో కీలకమైన ఆర్థిక శాఖ మంత్రిగా 15 సార్లు బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను సునాయాసంగా గట్టెక్కించిన మేధావి రోశయ్య గారని అన్నారు. ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు చమత్కారంతో సమాధానాలు చెప్పే వారని, 2009లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రమాదంలో మరణించినప్పుడు ఆపధర్మ



ముఖ్యమంత్రిగా పని చేశారని, 2019 సంవత్సరం తమిళనాడు గవర్నర్ గా పనిచేశారని అనంతరం 2021 డిసెంబర్ 4న రోశయ్య గారు మరణించారని ఆయన సేవలను కొనియాడారు. ముందుగా పార్టీ కార్యాలయంలో రోశయ్య గారి చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కే వెంకటరెడ్డి, ఐఎన్టియుసి అధ్యక్షులు బి బతుకన్న, ప్రధాన కార్యదర్శి ఎన్ సుంకన్న, షేక్ ఖాజా హుస్సేన్, యస్ ప్రమీల, కె సత్య నారాయణ గుప్త, కురువ నాగశేషు, బి రామాంజనేయులు, ఖాద్రీ పాషా, యజాస్ అహ్మద్, దబ్బ్యా సత్య రాజు, సాయి కృష్ణ అబ్దుల్ హై, జాన్ సదానందం, పసుపుల ప్రతాపరెడ్డి, షేక్ మాలిక్, జయకుమార్, అక్బర్, ఐ ఎన్ టి యు సి నాయకులు ఆర్ ప్రతాప్, ఆనందం, ఆశీర్వాదం, అశోక్ మొదలగువారు పాల్గొన్నారు.

### జిల్లాలో రెవెన్యూ సదస్సులకు పారదర్శకంగా నిర్వహించడానికి

# ప్రణాళికలు అమలు చేయుచున్నాము

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి :** రెవిన్యూ సదస్సులు డిసెంబర్ ఆరవ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్ర



రాజధాని నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ హాజరయ్యారు. జిల్లాలో రెవెన్యూ సదస్సులకు పారదర్శకంగా నిర్వహించడానికి ప్రణాళికలు అమలు చేయుచున్నామని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మంత్రివర్యులు కి వివరించారు. ప్రతి రెవిన్యూ గ్రామంలో సదస్సులు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి చెప్పారు. సదస్సులపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. ఈ సదస్సుల ద్వారా ప్రజల సమస్యలకు పూర్తిగా పరిష్కారం దొరకాలన్నారు. గ్రామాల వారీగా తహసిల్దార్లు షెడ్యూల్ ప్రకటించుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఅన్ని గ్రామాలు/గ్రామ పంచాయితీలలో సమావేశాల ప్రయోజనం, షెడ్యూల్ మరియు వేదిక గురించి వివరించే కరపత్రాలు మరియు పోస్టర్లను పంపిణీ చర్యలు చేపట్టాలని ప్రజా ప్రతినిధులను నిమగ్నం చేయండి. సదస్సులు యొక్క ఉద్దేశ్యాన్ని వివరించడానికి వి. ఆర్. ఓ. లు /వి. ఆర్.ఏ.లు ప్రాథమిక సమావేశాలను నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జా యింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారధి, డిప్యూటీ కలెక్టర్ సూర్య నారాయణరెడ్డి,ల్యాండ్ సర్వే రికార్డుల ఏడి విజయశాంతి భాయ్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీని...

# మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్సై..




**పుట్టపర్తి :** గుడిబండ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాజ కుల్లాయప్ప బుధవారం సాయంత్రం ఎస్పీ చాంబర్లో, జిల్లా ఎస్పీ వి.రత్న ని , మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. చిత్తూరు ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రాజ కుల్లాయప్ప శ్రీ సత్య సాయి జిల్లాకు బదిలీపై వచ్చారు.

### ఫెంగల్ తుఫాన్ నేపథ్యంలో పంటలపై


# జాగ్రత్తలు తీసుకోండి

**వరి, కంది పంటలు దెబ్బతినే ప్రమాదం ఉంది**

**రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**

**పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న పరిటాల సునీత**

**రామగిరి :** ఫెంగల్ తుఫాన్ నేపథ్యంలో పంటల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మం డలం




వెంకటాపురం సమీపంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు. వ్యవ సాయశాఖ అధికారులతో కలసి వరి, కంది పంటల్ని పరిశీ లించారు. తుఫాను ప్రభావంతో వరి, కంది పంటలకు నష్టం వాటిల్లితున్నట్టు రైతులు వాపోయారు. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. రైతులకు తగిన సూచనలు చేయాలన్నారు. వరి పంట గింజ పట్టే దశలో ఉందని, కందిపంట పూత నుంచి కాయ వచ్చే దశలో ఉందన్నారు. ఇలాంటి సమయంలో తుఫాన్ రావడం చాలా బాధాకరమన్నారు. అధికారులు, శాస్త్రవేత్తలు సూచించిన విధంగా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షం వస్తున్న నేపథ్యంలో కోత దశలో ఉన్న వరి పంటను కోయవద్దన్నారు. మరోవైపు అధికారులు, శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వరి పంట ఇప్పటికే కోసినట్టైతే.. కోసిన వరిని వదులుగా పెట్టుకుంటే.. గింజలు నల్లబడకుండా ఉంటాయన్నారు. గింజలు మొలకెత్తకుండా ఉండడానికి 20 కేజీల ఉప్పు ద్రావణం చల్లాలన్నారు. ఒకవేళ గింజ దశలో పడిపోయినట్లయితే నీరు బయటకి తీసివేయాలన్నారు. గింజలు మొలకెత్తకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణం వెన్నులపైన పిచికారి చేయాలన్నారు. దీనివలన గింజలు మొలకెత్తకుండా ఉంటాయన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షానికి కంది పంటకు పూత కొంత వరకు రాలే అవకాశం ఉందని.. అందుకే ప్లాన్ అఫ్ ఫిక్స్ 1.0 మిల్లీమీటర్ నాలుగు లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయయాలన్నారు. పూత దశ రాకపోతే పొటాషియం నైట్రేట్ 5.0 గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. కందిలో మార్కు మచ్చల పురుగు ఉన్నట్లయితే క్లోరి పైరిపాస్ 2.5 మిల్లీలీటర్లు లేదా హస్పేట్ 1.5 గ్రాములు లీటర్ నీరు కలిపి పిచికారి చేయయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కే.రామసుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారి ఉదయ్ కుమార్, అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు...

### శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా

# కలిసిన నూతన ఏఆర్ డిఎస్పి



**పుట్టపర్తి క్రైమ్ :** పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయం నూత న ఏఆర్ విభాగం డిఎస్పీగా శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టారు. బుధవారం ఎస్పీ చాంబర్లో, జిల్లా ఎస్పీ వి.రత్న మర్యాదపూ ర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఇక్కడ విధులు నిర్వహి స్తున్న ఏఆర్ డి.ఎస్.పి విజయ్ కుమార్, వైజాగ్ బదిలీ కావడంతో, అనంతపురంలోని పిటిసి లో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు శ్రీ సత్య సాయి జిల్లాకు బదిలీపై వచ్చారు.

# రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులను కాపాడవలసిన బాధ్యత

**హెచ్ ఆర్ ఎమ్ స్టేట్ ప్రెసిడెంట్ ప్రభాకర్**

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 04 సూర్య న్యూస్:** మానవ హక్కులకు భంగం కలుగకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మానవ హక్కుల మిషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెసిడెంట్ బెల్లం ప్రభాకర్ అన్నారు. బుధవారం రాజమండ్రి లో ప్రభాకర్ ఆధ్వర్యంలో నూతనంగా జాయిన్ అయిన పలువురికి ఆయన నియామక పత్రాలను ఐడెంటిటీ కార్డు లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలకు అనేక హక్కులను కల్పించింది అని వాటిని అనేక మంది సద్వినియోగం చేసుకోలేక పోతు న్నారని ప్రభాకర్ తెలిపారు. ఫౌండర్ & చైర్మన్ డాక్టర్ మహేంద్ర శర్మ అదేశాలమేరకు జిల్లాల వారిగా, మండలాల వారీగా ఆర్గనైజేషన్ పటిష్ట పరిచి మానవ హక్కులకు రక్షణ కల్పించే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. గతంలో కొంతమంది ఈ వేదికను అడ్డుపెట్టుకుని సమాజాన్ని తప్పుదోవ పట్టించారని ఇందులో స్వలాభం కోసం ఎవరూ పనిచేయకూడదని,సమాజంలో ప్రతి ఒక్కర్ని వారి హక్కుల్ని




కాపాడుకోవాలని అందుకు అవసరమైన సహకారాన్ని హ్యూమన్ రైట్స్ మిషన్ కల్పిస్తుందని వివరించారు. స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కర్రి సురేష్ రెడ్డి మాట్లాడుతూ మానవ హక్కులను కాపాడడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.కనీస మద్దతు ఇవ్వాలని చైర్మన్ మహేంద్ర శర్మతో చర వాణి లో మాట్లాడారు. ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేశామని, కళాశాలలకు ప్రభుత్వ నుండి నిధులను మంజూరు చేయించి తానే స్వయంగా నిర్మా ణాలు పూర్తి చేశామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్ర మంలో తూర్పుగోదావరి ప్రెసిడెం ట్, దొడ్డిపట్ల సీతారామ ప్రసాద్. స్టేట్ వెల్ఫేర్ సెక్రెటరీ చెన్న వెంకట రామారావు, కాకినాడ జిల్లా ప్రెసిడెంట్ రమణ కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ టి బి సుధాకర్, తాళ్లపూడి మండల ప్రెసిడెంట్ కవల బాల మురళీ కృష్ణ, చీర్ల పోసిబాబు,శ్రీనివాస్,శీలబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాన్ని సద్వినిగం చేసుకోండి

**పామిడి డిసెంబర్ 04 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం ఈ నెల ఆరో తారీకు నుండి రెవెన్యూ సదస్సు నిర్వహించాలని ఆదేశించారు అందులో భాగంగానే పామిడి మండలం నందు కూడా రెవెన్యూ సదస్సులు అన్ని రెవెన్యూ గ్రామాల నందు ఆరో తారీకు నుండి 28 తారీకు వరకు నిర్వహించబోతున్నారు.ఈ సదస్సులో రైతులు మీ పొలాలలో ఏవైనా పెండింగ్లో ఉన్న ఏవైనా సమస్యలు ఉన్న అక్కడికి సంబంధించిన అధికారులు మీకు అన్ని కచ్చితంగా ఉంది ఏమైనా సమస్యలు ఉంటేనే పరిష్కరిస్తాము అందుకోసం ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ శ్రీధర్ మూర్తి తెలియజేశారు.

### పంట కాలువలను పరిశీలించి

# కంప చెట్లను తొలగించండి

**తెదేపా మండల నాయకులకు ఆదేశించిన ఎమ్మెల్యే**

**యాడికి డిసెంబర్ 04సూర్య న్యూస్** తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి యాడికి కాలువను బుధవారం పరిశీలించారు. ముందుగా కదరగుట్టపల్లి హెడ్ రెగ్యులేటర్ వద్ద





యాడికి కాలువ నుండి వచ్చు నీటిని పరిశీ లించారు. కదరగుట్టపల్లి నుండి రాయలచెరువు వరకు యాడికి కాలు వలో కంపచెట్లు పెరిగి నీటిపారుదలకు ఆటం కంగా ఉండడంతో రెం డు మూడు రోజులలో కంపచెట్లు తొలగించి యాడికి కాలువకు నీళ్లు వదలాలని భావిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం చందన వర కు యాడికి కాలువ వెంట వెళ్లి పరిశీలించి కాలువలో పెరిగిన కంప చెట్లను వెంటనే తొలగించాలని స్థానిక నాయకులను ఆదేశించారు. అస్మిత్ రెడ్డి తొ పాటు కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, పరిమి చరణ్, హరి ,రవి కుమార్ రెడ్డి, నాగమణి రెడ్డి, రామచంద్రారెడ్డి, అమిలినేని సత్య, రాజశేఖర్ నాయుడు, యాడికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుబ్బారావు పేట లో1987 మద్యం బాటిల్ లు స్వాధీనం

**మద్యం విలువ 3,67,460/-రూపాయలు..వ్యక్తి కి రిమాండ్**

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 04 సూర్య న్యూస్:** ప్రోహిబిసన్ %డ% ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వై చైతన్య మురళి , తూర్పు గోదావరి జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి



సి హెచ్. లావణ్య ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం 3. తారీకు సా 4.00 గంటల నుంచి 5. తారీకు సాయంత్రం 4.00 గంటలకు వరకు నగరములో %ూ%4 మద్యం షాపులు మరియు 2 %దీ% బార్లు 48 గంటలు మద్యం షాపులు ముయటం జరిగినది. నాకు వచ్చిన సమాచారం మేరకు రాజమహేంద్రవరం అర్బన్ సమాచారం మేరకు సుబ్బారావు పేట లో ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకోని తన వద్ద నుండి 1987 మద్యం సీసాలను స్వాదిన పరుచుకొని ఆ వ్యక్తిని అరెస్టు చేయడమైనది. ఆ వ్యక్తి దగ్గర నుంచి మద్యం బాటిల్స్ విలువ.3,67,460/-రూపాయలు విలువ ఉంటదని తెలియజేశారు.ఆ వ్యక్తిని రిమాండ్ కు పంపడం జరిగినది. ఈ దాడులలో రాజమహేంద్రవరం ప్రోహిబిసన్ %డ% ఎక్సైజ్ ఇనస్పెక్టర్ రెడ్డి త్రినాద్ మరియు సబ్-ఇనస్పెక్టర్ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### లేపాక్షి మండలం లో డిసెంబర్ 6 నుండి జనవరి 3 వరకు

# రెవిన్యూ సదస్సులు

**లేపాక్షి :** రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లేపాక్షి మండలంలో డిసెంబర్ 6వ తేదీ నుండి జనవరి మూడవ తేదీ వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని లేపాక్షి తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తేదీ మైదుగోళం ,10వ తేదీ సిరివరం ,12 వ తేదీ లేపాక్షి,17వ తేదీ కంచిసముద్రం,19వ తేదీ కో,20వ తేదీ చోలసముద్రం,23 వ తేదీ కల్లూరు,27వ తేదీ పులమతి,31వ తేదీ మానేపల్లి,జనవరి 3వ తేదీ కొండూరు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ తెలిపారు.అదేవిధంగా రెవిన్యూ సమస్య ల పరిష్కార నిమిత్తం అన్ని ఆధారపత్రాలతో గ్రామసదస్సులకు హాజరు కావలెను అని కోరడ మైనది.ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవిన్యూ సదస్సుల రోజున అప్లై చేసే కులం, ఆదాయ, మ్యుటేషన్, ఎల్ ఆర్ బీ డి మరియు ఇతర సర్వీస్లు ఆ గ్రామ సభ రోజు ఆ గ్రామానికి మాత్రం ఉచితంగా అందించడం జరుగుతుందని లేపాక్షి తహశీల్దార్ సౌజన్య లక్ష్మి తెలిపారు.

### మహిళల, బాలబాలికల భద్రత, రక్షణకు సమన్వయంతో

# పని చేయాలి... జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్

**కర్నూలు డిసెంబర్ 04సూర్య న్యూస్ :** మహిళల భద్రత, రక్షణకు మరియు బాల్య దశ ను ఉన్నతంగా తీర్చిదిద్దే



విధంగా అన్ని శాఖలు కలిసి సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ అన్నారు. ఈ సంధర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో కర్నూలులోని చైల్డ్ వేల్ఫేర్ కమిటి, డిస్ట్రిక్ చైల్డ్ ప్రోటెక్షన్ యూనిట్, ఐసిడిఎస్, విద్యా శాఖ, లేబర్ డిపార్ట్మెంట్, అంగన్ వాడీ టీచర్స్, అంగన్ వాడీ వర్కర్స్, కస్తూర్భగాంధీ విద్యాలయ శాఖల సిబ్బందితో జిల్లా ఎస్పీ గారు సమావేశం నిర్వహించారు. పలు సూచనలు, సలహాలు చేశారు.అనంతరం లైంగిక నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించాలనే కరపత్రాలను జిల్లా ఎస్పీ గారు ఆవిష్కరణ చేశారు.ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ మాట్లాడుతూ ఇటీవల ఒక చైల్డ్ లేబర్ ను రెస్క్యూ చేసిన ఐసిడిఎస్ మరియు ఇతర శాఖల వారిని అభినందిస్తున్నా మన్నారు. చిన్నపిల్లలు బిక్షాటన చేయడం ఎక్కడ కూడా కనపడకూడదన్నారు. మహిళలు, చిన్నారుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొందరూ తెలిసి తెలియక యుక్త వయస్సులో ఉన్న యువతి, యువకులు తల్లిదండ్రులకు చెప్ప కుండా ఇంట్లో నుండి వెళ్ళి పోతున్నారన్నారు. తల్లిదండ్రులు



అటువంటి పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలన్నారు. మిస్సింగ్ , పోక్సో కేసులు నమోదు అవుతున్నాయన్నారు.



అటువంటివి చేయకూడదని బాల, బాలికలకు కౌన్సిలింగ్ చేయాలన్నారు. అటువంటి విషయాల గురించి సమాచారం అందించాలన్నారు. సమాజాన్ని కాపాడాలన్నారు. చదువుకున్న వారు కూడా కొందరు కుటుంబ కారణాలతో తల్లి, తండ్రులు , క్షణికావేశాలతో హత్యలు, ఆత్మహత్యలకు పాల్పడి పిల్లలను ఆనాథలు చేస్తున్నారన్నారు. పిల్లల గురించి ఆలోచించాల న్నారు. పాఠశాలలో బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల




గురించి తెలియజేయాలన్నారు.లైంగిక నేరాల బారిన పడకుండా వారిని రక్షించాలన్నారు. జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. పిల్లల పై అఘాయిత్యాలు, బాల్యవివాహాలు, వరకట్నవేధింపులు, లైంగిక వేధింపులను నివారించడానికి పట్టణాలు, మండలాలు, గ్రామాలలో అవగాహన సదస్సులు చేపట్టాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వశాఖలు, గ్రామస్థాయి అధికారులు కూడా సహాకరించాలన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాల నివారణే లక్ష్యంగా అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. బాలబాలికల రక్షణ, సహాయం కొరకు చైల్డ్ లైన్ 1098 కు గాని, హెల్ప్ లైన్ 181 కు గాని, పోలీసు డయల్ 100 గాని సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ వేల్ఫేర్ కమిటి చైర్ పర్సన్ ఎస్. జుబేధ బేగం, %ణజూ% శ్యామూల్ పాల్, బాలల సంరక్షణ అధికారి శారద, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ డిపార్ట్ మెంట్ అధికారి నీలకంఠేశ్వర్,సిఐలు ప్రసాద్, శివశంకర్, విజయలక్ష్మి,ఎస్జీఓ లు ఉన్నారు.